THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

Estd. 1926 — సంపాదకులు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ. — Regd. No. H. 92

సంపుటి: 18 సంచిక: 296 ** హైద్రాబాద్, శనివారం, 13-11-1965 ** 4 పేజీలు 7 పైసలు

గోలకొండ పత్రిక చందారేట్లు

సంవత్సరానికి	రు. 27-00
అర్ధసంవత్సరానికి	14-00
మూడు నెలలకు	7-00
విడిప్రతి	7 పైసలు
ఆదివారం సంచిక	10 పైసలు

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

హైదరాబాద్-మదనపల్లి మధ్య డీలక్స్ బస్సు.

హైదరాబాదు, నవంబరు 12

హైదరాబాదు, మదనపల్లి మధ్య ఈనెల 15వ తేదీనుండి ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ డీలక్స్ బస్ నడ్పుమను నడపబడుతుంది. ఈబస్సు హైదరాబాదులో సాయంత్రం 7 గంటలకు బయలుదేరి వనపర్తి కర్నూలు అనంతపురం మీదుగా మదనపల్లికి ఉదయం 9-30 గంటలకు చేరుతుంది. మదనపల్లి నుండి హైదరాబాదుకు బయలుదేరేబస్సు సాయంత్రం 5-30 గంటలకు బయలుదేరి అనంతపురం కర్నూలు వనపర్తి మీదుగా హైదరాబాదుకు ఉదయం 8 గంటలకు చేరుతుంది. బస్సుచార్జి రు. 28-40 పైసలు.

కొనుగోలుదార్ల సహకార సంఘాలకు కేంద్ర ప్రభుత్వ ప్రోత్సాహం

బంగారు కంట్రోలు ఆర్డరు రద్దుకు కేంద్ర నిరాకరణ

అది బంగారు బాండ్ల పథకానికి విరుద్ధంకాదని శ్రీ భగత్ వివరణ

కొత్తఢిల్లీ, నవం 12

దేశవ్యాప్తంగా అత్యధిక సంఖ్యాకులు బంగారాన్ని కొని బంగారు బాండ్లు కొన్నవుడే తనిఖీము అయ్యవద మైనట్లు ఎంచబడుతుందని ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీ భగత్ కాంగ్రెసు పార్టీ పార్లమెంటుసభ్యుల సమావేశములో చెప్పారు.

రాష్ట్రప్రభుత్వాలు బంగారు బాండ్ల పథకాన్ని జయప్రదం చేయుటకు నిర్మాణయుతమైన చర్యలను తీసుకొంటున్నామని, అవసరమైతే వీటిని వచ్చాయ తీస్థాయివరకూ తీసుకొంటామని వీరు చెప్పారు.

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రసంగిస్తూ ఆర్థికశాఖ ఉపమంత్రి, బంగారు కంట్రోలు ఆర్డరును ఉపసంహరించమని అన్నారు. బంగారుబాండ్ల పథకానికి ఇది అడ్డు కాదుగనుక రద్దుచేయ వలసరంలేదన్నారు. దొంగబంగారాన్ని బంగారు బాండ్లకొనుటకు ఇచ్చినా ఎవరూ ప్రశ్నించరన్నారు. విదేశాలనుండి దేశంలోకి బంగారు అక్రమముగా చేరకపోతే బంగారం అయితేనే గోల్డు కంట్రోలు ఆర్డరుక్రింద చర్యలు తీసుకొంటామని అన్నారు.

దొంగడబ్బును బంగారం కొనటానికి వినియోగిస్తారేమోనన్న అనుమానానికి కారణములేదనీ, పదిగ్రాముల బంగారం అధికారరేటు 85 రూపాయలుండగా, మార్కెట్లో 125రూపాయల ధరకొస్తున్నప్పుడు ఎవరూ దొంగడబ్బుతో బంగారంకొనే ప్రయత్నం చేయరన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రెండవ తాత్కాలిక సహాయం

హైదరాబాదు, నవం 12

రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు రెండవ తాత్కాలిక సహాయాన్ని ఇచ్చే విషయమై ఆర్థిక ఎస్. డి కృష్ణారావు నాయకత్వంలో నియమింపబడిన రాష్ట్రప్రభుత్వోద్యోగుల వేతన నిర్ణాయకసంఘం రిపోర్టును తయారు చేస్తున్నది. ఈ సంఘానికి రాష్ట్రప్రభుత్వ ముద్రణాలయ ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు కె. ఎల్. మహేంద్ర సమర్పించిన విజ్ఞాపనలో మద్రాసు మైసూర్ కేరళలోవలె ఇక్కడి ప్రభుత్వ ఉద్యోగులకు కరువుభత్యాన్ని ఇవ్వాలని కోరారు.

రొడేషియా పరిణామాలకు బ్రిటన్‌దే బాధ్యత

నెత్తుటేరులు ప్రవహింపగలవని జాంబాలే ఆఫ్రికన్ నేషనల్ యూనియన్ ప్రకటన

లండన్, నవం 12

రొడేసియాలోని అల్పసంఖ్యాక శ్వేత ప్రభుత్వం స్వాతంత్ర్యాన్ని ప్రకటించడం ఆరాజ్యంలోని ఆఫ్రికన్ ప్రజల పై యుద్ధాన్ని ప్రకటించడంవంటిదే నని జాంబాలే ఆఫ్రికన్ నేషనల్ యూనియన్ ప్రకటించింది. ఈ తతంగాన్ని చూస్తూ తాము ఊరకుండలేమని నెత్తుటేరులు ప్రవహించగలవని దీనికంతా బ్రిటన్ బాధ్యత వహించవలసిరాగలదని హెచ్చరించింది.

బ్రిటన్ రొడేసియాలోని ఇయాన్ స్మిత్ ప్రభుత్వాన్ని రద్దు చేస్తున్నట్టు ప్రకటించి ఏవో ఆర్థికఆంక్షల విధించామంటూ ప్రపంచాన్ని మోసపుచ్చదలచడంవల్ల ప్రయోజనం లేదని బ్రిటిష్ ప్రభుత్వం బలప్రయోగం ద్వారా స్మిత్‌ను అతనిబృందమునాయకులను అణచివేసి అధికసంఖ్యాకులగు ఆఫ్రికన్ ప్రజల ప్రభుత్వం ఏర్పడటానికి దోహదమివ్వాలని ఈయూనియన్ కోరింది.

ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తుకు ఉపఎన్నిక

న్యూఢిల్లీ, నవంబరు 12

ఆంధ్రప్రదేశ్ శాసనపరిషత్తుసభ్యుడు శ్రీ. వెంకటశెట్టి మరణంవలన ఏర్పడిన ఖాళీకి ఉప ఎన్నిక జరుగుతుంది. నామినేషనులు దాఖలు చేయటానికి, అవసరమైతే ఈ ఎన్నికకూ ఈ నెలింద తేదీలను నిర్ణయించారు.

1965 నవంబరు 20 లోగా నామినేషనులు దాఖలుచేయాలి. నవంబరు 22 న నామినేషన్లను పరిశీలిస్తారు. నవంబరు 25 లోగా అభ్యర్థులు తమ అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకోవచ్చును. అవసరమైతే ఎన్నిక, డిసెంబర్ 2 వ తేదీన ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటలలోగా జరుగుతుంది.

దక్షిణాఫ్రికా రొడేషియా సంబంధాలు

ప్రిటోరియా, నవం 12

రొడేషియా ప్రభుత్వంతో దక్షిణాఫ్రికా సంబంధాలు యథాప్రకారము కొనసాగుతాయని దక్షిణాఫ్రికా ప్రధాని డా. హెన్రిక్ వెర్వోర్డు ప్రకటించాడు.

రొడేషియా ప్రభుత్వాన్ని అమెరికా పరిగణించదు

వాషింగ్టన్, నవం 12

ఏకపక్షంగా స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకున్న సౌరిస్‌బరీ ప్రభుత్వాన్ని యునైటెడ్ స్టేట్సు గుర్తించబోదని యు ఎస్. స్టేట్ డిపార్టుమెంట్ ప్రకటించింది.

కాశ్మీరుపై అట్లీ అభిప్రాయాలు

లండన్, నవం 12

మాజీ కార్మికమంత్రి ఎరల్ అట్లీ కాశ్మీరును స్వతంత్ర రాజ్యంగాచేస్తే బాగుండేదని తాను తలుస్తున్నామని అన్నారు. ఇండియా - పాకిస్తాన్‌లు దీనిపై యుద్ధానికి దిగడం విజ్ఞతతో కూడి పని కాదని ప్లబిసైటికన్నా ఇంకా కొంత ముందుకుపోయి స్విట్జర్లాండ్ మాదిగా ఆసియాలో కాశ్మీరును స్వతంత్ర తటస్థదేశంగా ఉంచడం తగునని వీరన్నారు.

తూర్పు పాకిస్తాన్‌లో యుద్ధ ప్రయత్నాలు

అగర్తలా, నవం 12

త్రిపురా తూర్పుపాకిస్తాన్ వెంట యుద్ధ సన్నాహాలను తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వం చేస్తూనే ఉన్నది. కందకాలతవ్వకంబంకర్ల నిర్మాణం ఈ సరిహద్దులోని పలు కావ్లో జరుగుతున్నవి. కోమిలా, నవఖాళి, సిల్హెట్ దళాలలో అభ్యుదయ భావాలుగల యువకులు పలువురు అరెస్టు చేయబడినారు.

అవకాశాన్ని వినియోగించుకోవాలని ఎస్. కె. డే ప్రకటన

హైదరాబాదు, నవం 12

వినిమయదార్ల సహకార ఉద్యమానికి భారత ప్రభుత్వము పూర్తి సహకారాన్ని ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నదని కేంద్ర సహకార సమాజాభివృద్ధి పంచాయత్ రాజ్ మంత్రి ఎస్. కె. డే ఇక్కడ తెలిపారు.

దేశం ఇప్పుడు ద్వివిధమైన ఆత్మయిక స్థితిని ఎదుర్కొంటున్నదని పాకిస్తాన్‌నుండి ఎదుర్కొనవలసిన యుద్ధప్రమాదమే కాక ఆహారధాన్యాల కొరత వర్షాభావంవల్ల ఏర్పడిన కాటక పరిస్థితులు సహకారోద్యమం గట్టిపడటానికి విస్తృత అవకాశాలు కల్పిస్తున్నాయని సహకార వాదులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని వినిమయదార్ల సహకార ఉద్యమాన్ని అభివృద్ధి పరచాలని ప్రభుత్వసహాయాన్ని తీసుకోవాలని శ్రీ డే సూచించారు.

వినిమయదార్ల సహకార సంఘాలు కొనే సరుకులపై స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూటికి నూరు పాళ్ళు రుణాలు మంజూరు చేయగలదని ఈ సమితి మైసూరు బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టేట్ బ్యాంకుకు తగు ధనాన్ని ఇవ్వగలదని ఈ సహకార సంఘాలకు ఇచ్చే ఋణాలపై కలిగే నష్టంలో 25 శాతం భర్తీచేయడానికి రిజర్వుబ్యాంకుకు భారతప్రభుత్వము గ్యారంటీ ఇవ్వగలదన్నారు.

మనదేశంలో ఉత్పత్తిఅయ్యే వినిమయ సరుకులలో కొంతభాగం వినిమయదార్ల సహకార సంఘాలకు భారతప్రభుత్వం అలాట్ చేయాలని ఆలోచిస్తున్నదనిగూడా శ్రీ డే తెలిపారు.

మిగులు ఉత్పత్తులను ఒకరాష్ట్రం నుండి ఇంకొక రాష్ట్రానికి రవాణా చేయడానికి అంతర్రాష్ట్ర సహకార సంఘాలు ఏర్పడితే బాగుంటుందని శ్రీ డే ఒకసూచన చేశారు.

కూరగాయలు చేపలు త్వరితంగా పండే చోట్లకు కోళ్ళ పెంపకం తేనెటీగల అభివృద్ధిపరచి ఆహారకొరత నివారణకు తోడ్పడటానికై పంచాయత్ రాజ్ మరియు సహకారశాఖలు నిర్వహించనున్న పాత్రగూర్చి రాష్ట్రప్రభుత్వపు ఉన్నతాధికార మంత్రులతో శ్రీ ఎస్. కె. డే నేడు చర్చించారు.

మరో 21 అతివాద కమ్యూనిస్టులనిర్బంధం

హైదరాబాద్, నవం 12

భారతరక్షణ నిబంధనలక్రింద మరో 21 మంది అతివాద కమ్యూనిస్టులు ఆంధ్రప్రదేశ్‌లో నేడు నిర్బంధింపబడినారు. ఈ 21 మంది రహస్యసంఘాలు ఏర్పరచుకొని తమ కార్యకలాపాలు సాగిస్తున్నారని పోలీసులు తెలిపారు వీరిని కలుపుకొని మన రాష్ట్రంలో నిర్బంధంలో ఉన్న అతివాద కమ్యూనిస్టులు 200 మంది.

కొత్తగా మూడు నూనెశుద్ధికర్మాగారాలు

న్యూఢిల్లీ, నవం 12

బాబుగన ప్రధానాశాఖ కాలములో పాలిసా 2 కమిలియన్ టన్నులఉత్పత్తి శక్తిగల మూడు నూనెశుద్ధి కర్మాగారాలను మద్రాస్, హల్దియా మరియు వాయవ్య భారతంలోని మరో చోట స్థాపించేందుకు ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదని నేడు రాజ్యసభలో పెట్రోలియం కెమికల్ వ్యవహారాల మంత్రి ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్ తెలిపారు.

శాస్త్రి జాన్సన్ సమావేశానికి ఆతురత

న్యూఢిల్లీ, నవం 12

యునైటెడ్ స్టేట్సు ఇంకా కొన్ని లాటిన్ అమెరికా దేశాల పర్యటించి వచ్చిన భారత రైల్వేలమంత్రి ఎస్. కె. పాటిల్ త్వరలో భారతప్రధానిశాస్త్రి యు.ఎస్. అధ్యక్షులు జాన్సన్‌ను కలిసి సంప్రదించాలని యునైటెడ్ స్టేట్స్‌లో పర్యటిస్తున్నారని అన్నారు.

జనరలు అసెంబ్లీకి కాశ్మీరు సమస్య

జనవరి ఒకటవ తేదీలోగా అది సమస్యను పరిష్కరించాలని భుట్టో బెదరింపు

రావల్పిండి, నవంబరు 12

పద్దెనిమిది సంవత్సరాలనుండి కొనసాగుతున్న కాశ్మీరు వివాదాన్ని పరిష్కరించుటకు ఐక్యరాజ్యసమితి కృతనిశ్చయంతో వ్యవహరించకపోతే, తాము సమితి యెడల అనుసరించదగిన వైఖరిని గూర్చి తాము పునరాలోచించవలసి వస్తుందని పాకిస్తాన్ విదేశాంగ మంత్రి భుట్టో బెదరించారు.

సమస్యా పరిష్కారానికి సమితి అడ్డుపడితే తమ కృతనిశ్చయాన్ని పునరాలోచించుకొనే హక్కు పాకిస్తాన్‌కు ఉన్నదని వీరు పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో ప్రకటించారు.

ఐక్యరాజ్య సమితి జనరలు అసెంబ్లీలో కాశ్మీరు సమస్యను ప్రతిపాదిస్తామనీ, అది జనవరి ఒకటవతేదీనాటికి దానిని పరిష్కరించకపోతే తాము సమితినుండి వైదొలుగుతామని చెప్పలేదని అన్నారు.

మొన్న భద్రతా సమితి ఆమోదించిన తీర్మానంపై [illegible] నెలాఖరు 20 వ తేదీ తీర్మానాంశాలనే అది పునరుద్ఘాటించినదని భుట్టో అన్నారు.

వివాదానికి మూలమైన కాశ్మీరు వివాదాన్ని పరిష్కరించాలని ఈ తీర్మానం పునరుద్ఘాటించాలని కూడా వివరించారు. సెప్టెంబరు 20 వ తేదీ తీర్మానంలో కాల్పుల విరమణ, సైన్యాల ఉపసంహరణ; సంఘర్షణకు మూలమైన రాజకీయ సమస్యా పరిష్కారంఅన్న మూడు అంశాలున్నాయని భుట్టో చెప్పారు.

భారతదేశం ఈ తీర్మానాన్ని ఉల్లంఘించవచ్చుగాని, దానిని "వీటో" చేయలేదని అన్నారు. అందరూ రాజకీయంగాను, చట్టరీత్యాగూడా దానికి కట్టుబడి ఉండాలని భుట్టో అన్నారు.

12 మంది పాకిస్తాన్ సైనికులు హతం

మరో 25 మందికి గాయాలు

మిజోరాం, నవం 12

అస్సాం తూర్పు సరిహద్దులో గోల్బాంతిల్లాలైపు గత మూడురోజుల నుండి జరుగుతున్న కాల్పులలో పన్నెండు మంది పాక్ సైనికులు చనిపోవడం మరో 25మంది గాయపడటం జరిగింది. భారత సరిహద్దు సైనికులకు ఎట్టి నష్టములుగలగలేదు.

తేలిక రకం మన తుపాకులు రైఫిళ్ళతో పాక్ సైనికులు కాల్పుల జరుపుతున్నారు. ఈ 840 మైళ్ళ సరిహద్దు పొడవునా పాక్ సైనికులు భారీగా కేంద్రీకరించబడివారు. అస్సాం నుండి వెళ్ళగొట్టబడే పాకిస్తానీల వీరుతూర్పు పాకిస్తాన్‌లో ప్రవేశించడంలేదు.

కరీంనగర్ ఎస్.ఆర్.ఆర్.కళాశాల

కరీంనగర్, నవం 12

వరంగల్ సాయం కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ పి యల్. యన్. శర్మ కరీంనగర్ ప్రభుత్వ యస్.ఆర్.ఆర్. కళాశాల ప్లానింగు ఫోరంకు కళాశాల ఆవరణలో ప్రారంభోత్సవం జరుపుతూ ప్రస్తుత అత్యవసర పరిస్థితులలో ప్లానింగ్ ఫోరంలు ప్రముఖ పాత్ర వహిస్తున్నాయన్న అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

ప్రజలలో ప్రజాశాంతి తత్వాన్ని కలుగజేయుటకు ప్లానింగ్ ఫోరమ్ సభ్యులు తగు కృషి చెయ్యాలని అన్నారు.

ప్రజాశాంతిని సాధించుటలో ప్రజలందరూకలిసి ఐకమత్యంతో పని చెయ్యాలన్న అభిప్రాయము ప్రజలలో కలుగునట్లు చెయ్యాలని విద్యార్థులు వారివారి తల్లిదండ్రుల ఆదాయాన్ని గుర్తెరిగి దానికమణముగా వారి కుటుంబ ప్రణాళికలను తయారుచేసి లోని రక్షణ నిధికి విరాళమిచ్చుటకు కొంత ద్రవ్యాన్ని పొదుపుచెయ్యాలి అని ఆయన కోరారు.

కరీంనగర్ జిల్లాపరిషత్తు వైస్ చైర్మన్ శ్రీ కె. వెంకట్రావు ఈసమావేశమునకు అధ్యక్షత వహించి పంచవర్ష ప్రణాళికల ఉద్దేశ్యాలను విశదీకరించి ప్లానింగ్ ఫోరంలను రక్షణకృషి కనుగుణముగా పునర్వ్యవస్థీకరించాలని అప్పుడుగానితమఫోరంలవల్ల సత్ఫలితాలు చేకూరవని ఆయన ఉద్బోధించారు.

ప్లానింగ్ ఫోరం అధ్యక్షుడు కళాశాల ప్రిన్సిపాల్ ఐ. వి చలపతిరావు సభికులను, ప్రధాన అతిథిని ఆహ్వానించారు.

ప్లానింగ్ ఫోరం కార్యదర్శి శ్రీ రాజేశ్వర్ రావు వందన సమర్పణ చేశారు.

తదుపరి కళాశాల విద్యార్థులు రక్షణ సంబంధమైన ఒక సాంస్కృతిక ప్రదర్శన ఏర్పాటు చేశారు.

రొడీషియా తిరుగుబాటు

తెల్లప్రభుత్వాన్ని గుర్తించము

భారతప్రధాని శ్రీ లాల్‌బహద్దర్ శాస్త్రి స్పష్టీకరణ

కొత్తఢిల్లీ, నవంబరు 12

రొడీషియా ఏకపక్షంగా స్వాతంత్ర్యం ప్రకటించుకోవటాన్ని తీవ్రపరిణామంగా భారత ప్రధాని శ్రీలాల్ బహద్దర్ శాస్త్రి వర్ణించారు. ఇది ఆఫ్రికాలో తీవ్ర సంఘటనలకు దారితీయవచ్చని కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశములో ప్రధాని చెప్పారు.

ఆ తిరుగుబాటు ప్రభుత్వాన్ని భారతప్రభుత్వం గుర్తించిందని కూడా వీరు ప్రకటించారు.

విద్యుచ్ఛక్తి లోడ్డు ఋణ సేకరణ పూర్తి

హైదరాబాద్, నవం 12

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తి లోడ్డు 2 కోట్ల పౌండ్ల ఋణం పూర్తిగా వసూలయింది. ఈ ఋణసేకరణలో తోడ్పడిన వారందరికి లోడ్డు చైర్మన్ కృతజ్ఞతలు తెలిపారు.

ఉఖురుల్ సబ్ డివిజన్‌లో 48 నాగాల అరెస్టు

ఇంఫాల్, నవంబరు 12

ఉఖురుల్ సబ్‌డివిజన్‌లోని కాసొంకుల్లెన్‌లో 48 మంది నాగాలను మణిపూరు సాయుధ పోలీసులు అరెస్టు చేశారు. వీరివద్ద నున్న రెండు రైఫిళ్ళనూ మందుగుండు సామగ్రినీ, 4070 రూపాయలనూ పశ్చపరచుకొన్నారు. ఈ సొమ్మును వీరు నాగా ప్రజలవద్ద బలవంతంగా వసూలు చేశారని పోలీసులు అన్నారు.

ఇంకా పూర్తి వివరాలు అందలేదు. ఈ సబ్ డివిజన్‌లో అజ్ఞాత నాగాల చర్యలు అధికమైనాయి. కాల్పుల విరమణ ఇర్పాటు కూడా అమలులో వున్నది.

రొడీషియన్ ఆఫ్రికన్ నాయకులచే ప్రజా ప్రభుత్వ సాధన

లుసాకా, నవం 12

రక్షణచర్యగా రొడీషియా సరిహద్దు వెంట జాంబియా తన సైన్యాలను నిలిపి ఉంచింది.

పాలిస్‌బరీనుండి ఆదినవార ప్రసారము రొడీషియా గవర్నర్ సర్ హంఫ్రీగిబ్స్ రొడీషియా ప్రధానివద్దనుండి తొలగించబడిన ఇయాన్‌స్మిత్ ఆక్రమించుకొని ఉన్న ప్రభుత్వ భవనాన్ని ఖాళీచేయమనిరోడు సర్ హంఫ్రీ ఎలిజబెత్‌రాణి ప్రతినిధిగావంచ హరిస్తున్నారు.

స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకున్న ఇయాన్ స్మిత్ మంత్రివర్గం నేడు తొలి సమావేశాన్ని జరిపింది. ప్రవాసంలో ఉన్న రొడీషియా ఆఫ్రికన్ జాతీయ నాయకులు "సమాంతర ప్రభుత్వాన్ని" ఏర్పరచినటులు నేడు ప్రకటించారు. వీరంతా జింబాబ్వే ఆఫ్రికన్ జాతీయ యూనియన్‌కు చెందినవారు. వీరు తమప్రభుత్వం సుకోలేలానుండి పని చేస్తుందని ప్రకటించారు. వీరు రొడీషియన్ ఆఫ్రికన్ ప్రజలు స్వాతంత్ర్య సాధనకై పోరాటానికి పడుం కట్టాలని ఎట్టిత్యాగాలనైనా చేయడానికి సిద్ధం కావాలని విజ్ఞప్తి చేశారు.

రొడీషియా తిరుగుబాటు పరిస్థితిని చర్చించడానికి నేడు భద్రతామండలి అత్యవసర సమావేశాన్ని జరిపింది.

దేశరక్షణ కృషిని వివరించే ప్రదర్శన

ఆంధ్ర యువతీ మండలి భవనములో

హైదరాబాద్, నవం 12

దేశరక్షణ కృషిని మాతృదేశ సరిహద్దుల రక్షణకోసం మన జవాన్లు చేస్తున్న త్యాగాలు వారు ఉపయోగించే వివిధ ఆయుధాలను చూపెట్టే ప్రదర్శనను నేడు ఆంధ్ర యువతీ మండలి భవనంలో ఆంధ్ర సబ్ ఏరియా బ్రిగేడియర్ జి. యం. సయీద్ ప్రారంభోత్సవం చేశారు.

ఈ ప్రదర్శన రక్షణకృషిపట్ల ప్రజలలో అవగాహన పెచ్చుపరచేసి జవాన్ల సంక్షేమానికి వారు తోడ్పడేందుకు దోహదమివ్వడానికి ఏర్పరచబడినది. దీనిలో టాంకులు వివిధ రకాల తుపాకుల నమూనాలు బార్టులు జాయింగులు సైనిక మరియు పౌర రక్షణకు సంబంధించిన చిత్రాలు, పంజాబ్ కాశ్మీర్ కచ్ రంగాల నమూనాలు ఉంచబడినవి.

ప్రదర్శన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అనంతరామన్ అధ్యక్షత వహించారు. యువతీ మండలి అధ్యక్షురాలు శ్రీమతి సరళాదేవి ఆహ్వానితులకు స్వాగతం చెప్పారు.

సింగరేణి కాలరీల ప్రాంతంలో మరో 50 మిలియన్ టన్నుల బొగ్గు నిక్షేపాలు

కొత్తగూడెం, నవం 12

సింగరేణి కాలరీస్ క్రింద ఉన్న భూములలో మరో 50 మిలియన్ టన్నుల బొగ్గు నిక్షేపాలు ఉన్నట్టు కనుగొనబడింది. రామగుండానికిసమీపములోగల మంథనివద్దబొగ్గుతవ్వకాలిని ఈకాలరీస్ వారు లైసెన్సుతీసుకున్నారు. 10 కోట్ల ఖర్చుతోరోజుకు1500 టన్నుల బొగ్గును తయారుచేసే స్వల్ప ఉష్ణోగ్రత కర్బనీకరణ కర్మాగారం ఏర్పరచబడుతుందని ఇదిరెండవదశలో. 14 కోట్ల తో అభివృద్ధి పరచబడి రోజుకు 2700 టన్నుల ఇట్టి బొగ్గును తయారుచేయగలదు. ఇదికొత్త గూడెం సమీపంలో నెలకొల్పబడుతుంది.

సింగరేణి కాలరీస్ గనుల్లో మూడు త్వరలో యాంత్రీకృతం చేయబడుతున్నాయని ఇప్పుడు పిట్టుకురోజుకు 0.5 నుండి 0.7 టన్నుల బొగ్గు ఉత్పత్తి, యంత్రాల అమర్పడం వలన 1.5 నుండి 2 టన్నులకు పెరుగగలదని వెల్లడి చేయబడింది.

అంతర్జాతీయ వ్యవహారాలపై లోకసభ చర్చ

న్యూఢిల్లీ, నవం 12

సోమ, మంగళ వారాలు లోకసభ అంతర్జాతీయ వ్యవహారాలపై చర్చ జరుపుతుందని నేడు పార్లమెంటరీవ్యవహారాల మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా తెలిపారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వారి సతీమణి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ. ఎస్. అనంతరామన్, బ్రిగేడియర్ జి. ఎం. సయీద్‌లవెంటనిడుకొని తిరుమలగిరిలోని ఎయిర్ ఫోర్స్ ఆస్పత్రిని ఈ నెల 10వ తేదీన దర్శించారు.

ప్రకటన

హైదరాబాద్ గన్బంగూడాలోగల ఇంటి నెం. 15-8-452 15-8-458 లను అదే ఇంట్లో నివసించుచున్న దర్జి కూడిశెట్టి కిష్టయ్యగారినుండి కొనుటకు నిశ్చయించుకొని అయా వాటి.చ్చియున్నాము.

కావున పై ఇంటికి ఎవరికయిన ఏ విధమైన హక్కు లేక అభ్యంతరము వుంటేయెడల అట్టివారు తమవద్దగల పత్రములతో 19-11-65 లోపు వరకు దిగువ అడ్రసుకువచ్చి సంప్రదించగలరు. గడువు పూర్తయిన తరువాత ఇంటిని రిజిష్టరీ చేయించుకోగలను. తరువాత ఎట్టి అభ్యంతరములు చెల్లవు.

ఇట్లు
బండారు మల్లమ్మ
భర్త: గంగయ్య
17-8-844 శుక్రవారగూడ
హైదరాబాద్

భూమి అమ్మకం

గోల్కొండఖిల్లా బంజార దర్వాజ వద్ద సర్వేనెంబర్ 285 నుండి 288 గల దానిలోవున్న 4 ఎకరముల 18 గుంటలు ఎర్రభూమి, బాతతోటలకు పనికి వచ్చునట్టిది మరియు 8 బావులు గలవు. అమ్మకమునకుగలదు కొనదలచినవారు దిగువ అడ్రసుకువచ్చి సంప్రదించగలరు. సమయం సా॥ 8-0 నుండి 10-0 గం. వరకు.

ఆఫ్తాబ్ అలీఖాన్
లిబర్టీ కేఫ్
ఫోన్: 32846

నూనెపంపకానికి జాతీయ విధానం

రూపొందించబడుతున్నదని లోకసభలో ఇంధనాల మంత్రి ప్రకటన

కొత్తఢిల్లీ, నవంబరు 12

నూనె పంపకానికి జాతీయ విధానం రూపొందించబడుతున్నదని పెట్రోలియం - రసాయనాలశాఖమంత్రి ఫౌజ్దార్ అలీ మహమ్మద్ లోకసభలో చెప్పారు.

దేశంలో ఎంత నూనె ఉత్పత్తి అవుతున్నదో అంచనా వేసిన విధప, పంపిణీ పద్ధతులు జరుగుతాయన్నారు. రీసైక్లింగు పంపుసెట్ల పెరుగుదలను కొంత మేరకు అరికట్ట దలచామన్నారు.

పాకిస్తాన్‌తో యుద్ధం తటస్థించటం వల్ల కలకత్తా సమీపంలోని నూనెబావుల వినియోగం అవసరమయినదని, పశ్చిమ, ఖంబరి మానంలో ఇందుకు పూనుకుంటామని మరొక ప్రశ్నకు సమాధానం చెబుతూ మంత్రి వివరించారు.

తూర్పుపాకిస్తాన్ ప్రజల విముక్తి పోరాటాన్ని బలపరచండి

ప్రభుత్వానికీ, ప్రజలకూ విప్లవకారుల విజ్ఞప్తి

కొత్తఢిల్లీ, నవంబరు 12

భారతప్రభుత్వం తూర్పుపాకిస్తాన్, పశ్చిమపాకిస్తాన్ ప్రజల విముక్తి పోరాటాన్ని బలపరచాలని ప్రముఖ విప్లవకారులు నిన్నజరిగిన బహిరంగ సభలో విజ్ఞప్తి చేశారు.

ఈ సభ స్వాతంత్ర్య పోరాట యోధులు, సమాఖ్య అధ్వర్యాన జరిగింది. కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ ఉప నాయకులు శ్రీ యస్. యం. ఘోష్, పార్లమెంటు సభ్యులు బాకరలీ మీర్జా, శ్రీ గదేశ్ చటర్జీలు ప్రసంగించారు.

తూర్పుపాకిస్తాన్ ప్రజల విముక్తి పోరాటం ప్రస్తుతం కాల్యదశలోఉన్నదని, జారీకాక ప్రత్యేక రేడియో కేంద్రము కూడా ఉన్నదని సభకు అధ్యక్షత వహించిన శ్రీ ఘోష్ చెప్పారు. తూర్పుపాకిస్తాన్ ప్రజల విముక్తిపోరాటాన్ని భారత ప్రభుత్వమూ, ప్రజలూ బలపరచాలని కూడా వీరు విజ్ఞప్తి చేశారు.

కరాచినుండి భారత దౌత్య సిబ్బంది ఉపసంహరణ

న్యూఢిల్లీ, నవం 12

కరాచిలోని భారత హైకమిషన్ సిబ్బంది సభ్యులను వీలయినంతమందిని వారి కుటుంబాలతోపాటు స్వదేశానికి పిలిపించుకొనడానికి భారత ప్రభుత్వం నిర్ణయించింది. ఈదౌత్య సిబ్బందికి తగు భద్రతనివ్వడానికి వారి గౌరవ ప్రతిష్ఠలకు తగుహామీని ఇవ్వ నిరాకరించినందువల్ల భారత ప్రభుత్వం ఈ నిర్ణయానికి వచ్చింది. ఈ హైకమిషన్ సభ్యులు వారి కుటుంబాలు భారత దేశానికివెళ్ళ పిలుపేమంటూ పెట్టిన నిర్బంధాల ఉపసంహరించుకోనవలసినదిగా పాకిస్తాన్‌ను భారత ప్రభుత్వం కోరింది.

బాద్రపద విశ్వావసు సం॥
కార్తిక కృష్ణ పంచమి
రా 12-54 అర్ధరాత్రి ఉ 11-40
రాత్రి 10-55 మొ: 12-25 వరకు
(శాలివాహనశకము: 22-8-1887)
18-11-1965 శనివారము

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

18 నవంబరు 1965 శనివారం

తెలంగాణాలో కరువు పరిస్థితి

—o—

తెలంగాణ ప్రాంతములోని వివిధ జిల్లాల నుండి అందుచున్న వార్తలు యెంతో ఆందోళనకు కారణమగుచున్నవి. వరంగల్లు జిల్లాలోని పంటల పరిస్థితిని గూర్చి, అక్కడ కరువు, కాటకాలు తలయెత్తుచున్న సూచనలను గూర్చి అక్కడి జిల్లా పరిషత్తు అధ్యక్షుడు ఒక ప్రకటనలో వెల్లడించిన విషయాలు మరింత ఆందోళనను కలిగించుచున్నవి. ఆహార ధాన్యాల విషయములో వరంగల్లు జిల్లా స్వయం సమృద్ధముగా నున్నదని అధికార ప్రతినిధి ప్రకటించిన అభిప్రాయము సత్యదూరమైనదని, ఆబీ, ఖరీఫ్, పంటలు పూర్తిగా చెడిపోయినవి గనుక వరంగల్లు జిల్లాను కరువు ప్రాంతముగా ప్రకటించవలెనని వరంగల్లు జిల్లా పరిషత్తు అధ్యక్షుడు వివరించినారు. చెరువులు, కుంటలు, చిన్న తరహా నీటి వనరుల క్రిందనున్న ఆబీపంటకు పూర్తిగా నష్టము జరిగినదని, పునాస పంటలు గూడా నాశనమైనవి. [illegible] యాలు యెండిపోయి ఉన్నందున రాబీ పంటకు గూడా [illegible] మాత్రము అవకాశము లేదని వరంగల్లు జిల్లా నుండి వార్తలు అందుచున్నవి.

వరంగల్ జిల్లాలోని ములుగు, నర్సంపేట, మహబూబాబాద్ తాలూకాలలోని ప్రజలు పూర్తిగా ఆబీ పంట మీదనే ఆధారపడవలసి ఉండునుగనుక, యీ మూడు తాలూకాలలోని పరిస్థితి మరింత క్లిష్టముగా నున్నదని, యిక్కడి ఆటవిక ప్రజలు యిమ్మడి యిబ్బందులను యెదుర్కొనవలసి వచ్చుచున్నదని వరంగల్ జిల్లా పరిషత్తు అధ్యక్షుడు ప్రతికా ప్రకటనవలన స్పష్టమగుచున్నది. ఇటువంటి వార్తలు ఒక్క వరంగల్ జిల్లానుండేగాక తెలంగాణలోని దాదాపు అన్ని జిల్లాల నుండి వినవచ్చుచున్నవి. నల్లగొండ, కరీంనగర్, ఖమ్మం జిల్లాలయందు పంటల పరిస్థితులు చాల అసంతృప్తికరముగా నున్నవని, యీ జిల్లాలయందు తిండి దొరుకని కరువు కాటక పరిస్థితులు యేర్పడుచున్నవని యింతకుముందే వార్తలు, ప్రకటనలు వెలువడినవి. అందువలన దాదాపుగా మొత్తము తెలంగాణ ప్రాంతము యీ రోజు కరువు పరిస్థితిని యెదుర్కొనుచున్నదని చెప్పవలెను. భయాందోళనలు ప్రబలిపోగలవని అసలు కరువు పరిస్థితిని దాచిపెట్టడానికి అధికారులు ప్రయత్నించడము సమంజసము కాదు.

వరంగల్ జిల్లాలోని కొందరు పంచాయత్ సమితి అధ్యక్షులు రెవిన్యూ బోర్డు రెండవ మెంబరును కలుసుకొని జిల్లాలోని కరువు పరిస్థితులను వివరించి, భూమి శిస్తు, వ్యావసాయిక ఋణాలు, తక్కావీలు తదితరమైన వాటి వసూలును నిలిపివేయవలెనని కోరినట్లు తెలియుచున్నది. ఇప్పటి పరిస్థితుల దృష్ట్యా యిది సమంజసమైన కోరిక; పంటలు చెడిపోయి, వెంటనే కొత్త పంట పండెడి అవకాశము లేక, కష్టనష్టాలకు గురియగుచున్న రైతులు యీ దశలో శిస్తులు, ఋణాలు, లెవీలు చెల్లించడము చాల బాధాకరమైన విషయము. అందువలన ప్రభుత్వము యీ కోరికను సానుభూతితో పరిశీలించవలసియుండును. శిస్తులు ఋణాల వసూళ్ళను ఆపడముతోపాటు వ్యావసాయిక కూలీలకు పనులను కల్పించడము; సరసమైన ధరలదుకాణాలను తెరువడము; రైతులకు వ్యావసాయికమైన సౌకర్యాలను సమకూర్చడము అత్యంతావశ్యకమని చెప్పక తప్పదు.

చైనాను నేపాల్ - సిలోన్‌లు బలపర్చలేదు

ఆఫ్రో-ఆసియా సభ విషయం; శ్రీ స్వర్ణసింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, నవం 12

వాయిదాపడిన ఆఫ్రో-ఆసియా మహాసభకు సంబంధించిన కొన్ని ప్రధాన సమస్యల పట్ల నేపాల్-సిలోన్ దేశాలు చైనాను బలపర్చినాయని అనడం సారపాటు అవుతుందని నేడు లోక్‌సభలో విదేశ వ్యవహారాలమంత్రి శ్రీ స్వర్ణసింగ్ చెప్పారు.

నిన్న సభలో మహాసభకు సంబంధించిన ప్రకటనను విదేశ వ్యవహారాల మంత్రి ప్రతిపాదించారు. ఆ ప్రకటనపై వచ్చిన ప్రశ్నలకు మంత్రి నేడు సమాధానమిచ్చారు.

ఒక్క దేశం కూడా అల్జీర్స్‌కు వెళ్ళకుండా చేయాలని అసలు చైనా ప్రయత్నించింది, అయినా నేపాల్ సిలోన్ అల్జీర్స్‌లో జరిగిన సమావేశానికి హాజరైనాయి, భారత్‌కు పై రెండు దేశాలతో స్నేహ సంబంధాలు వున్నాయని శ్రీ స్వర్ణసింగ్ వివరించారు.

చైనాను బలపర్చిన నేపాల్, సిలోన్ దేశాలతో భారత ప్రభుత్వం సత్సంబంధాలను అభివృద్ధి చేయడానికి తన విదేశాంగ విధానాన్ని పునరాలోచిస్తుందానని శ్రీ మధులిమాయే అడిగారు.

లోకసభలో పారిశ్రామిక వివాద సవరణ బిల్లు పై చర్చ

న్యూఢిల్లీ, నవం 12

రాజ్యసభ ఆమోదించిన పారిశ్రామిక వివాద (సవరణ) బిల్లు 1965పై నిన్న లోకసభలో చర్చ ప్రారంభమైంది.

తన కు అన్యాయం జరిగిందన్న అంశంపై పరిశ్రమలో పనిచేసే ఏటక్క కార్మికుడైనా, పారిశ్రామిక వివాదాన్ని లేవదీయవచ్చు, దానికి కార్మికసంఘంగానిఇతర కార్మికులంతా గాని పాలుపంచుకో నవసరంలేదు: ఈ సవరణబిల్లు ప్రతిపాదించే పలు సవరణలో ఇదొకటి.

ఈసవరణ బిల్లు ప్రకారం, కార్మికుడు ఆశ్రమగా తొలగించబడినా, బలవంతంగా రిటైరు కమ్మని యజమాని పత్తిడిచేసినా వివాదాన్ని లేవదీయవచ్చు

సంస్థలేఆఫ్ ప్రకటిస్తే, సంవత్సరం కంటె పైబడిన పర్మీసుఉన్న కార్మికునికి, ఆ లేఆఫ్ కాలానికి కార్మికుని వేతనంలో సగం ఇవ్వవలసి ఉంటుంది. ఈ లేఆఫ్ కాలంలో వచ్చే శలవులకు వేతనం ఇవ్వనవసరంలేదు

శ్రీ బందోడ్కర్ మంత్రివర్గంపై ప్రతిపాదించబడిన అవిశ్వాస తీర్మానపు ఓటుమి

పాంజిమ్, నవం 12

గోవాలో శ్రీ బందోడ్కర్ మంత్రివర్గంపైకొనిరాబడిన విశ్వాసరాహిత్య తీర్మానం వీగిపోయింది.

యునైటెడ్ గోవన్ పార్టీవాయకులు, తమ పక్షం సభను బహిష్కరిస్తున్నదని చెప్పి శాసనసభనుండి సహచరులతో లేచివెళ్ళారు. మిగిలిన స్వతంత్రసభ్యుడు, అధికారపార్టీతో ఓటుచేశారు. అందుచేత అధికార పక్షానికే అన్ని ఓట్లు లభించాయి. తత్ఫలితంగా విశ్వాస రాహిత్య తీర్మానము వీగిపోయింది.

భూమిశిస్తు పెంపుదలకు ప్రణాళికా మంత్రి సమర్ధన

లోకసభలో విమర్శలకు ప్రణాళికా మంత్రి శ్రీ భగత్ సమాధానం

న్యూఢిల్లీ, నవంబర్ 12

భూమిశిస్తును పెంచే విషయం పరిశీలించమని ప్రణాళికా సంఘం చేసిన సూచనను, ప్రణాళికామంత్రి శ్రీ భగత్ లోకసభలో సమర్థించారు.

ఈప్రతిపాదనను తీవ్రంగా విమర్శించిన సభ్యులకు సమాధానం చెబుతూ, కొలది సంవత్సరాలుగా ఆహారధాన్యాల దిగుబడి పెరుగుతున్నదనీ, పైగా వాటి ధరలు కూడా పెరుగుతూనే వున్నాయనీ. ఇందువల్ల గ్రామీణ ప్రజల ఆదాయం పెరిగిందనీ ప్రణాళికామంత్రి అన్నారు. ప్రస్తుతం భూమి పన్నుగా వసూలు చేయబడుతున్న మొత్తం, గ్రామీణ ప్రజల ఆదాయంలో రెండవ వంతు మాత్రమేనని అన్నారు. అందుచేత భూమిశిస్తును కొంచెం పెంచితే రైతుకు బాధలేదన్నారు.

అన్నిరంగాలద్వారా వనరుల పెరగడానికి ప్రయత్నం జరుగుతుందనీ, భూమిశిస్తు పెంచే ప్రతిపాదన ఈ ప్రయత్నంలో భాగమని మంత్రి చెప్పారు.

స్వతంత్రపార్టీ నాయకులు శ్రీ రంగా మాట్లాడుతూ, నీటి పన్నుతగ్గిస్తామని ఈమధ్యనే సూచించిన ప్రధాని ప్రతిపాదనకు, తిలోదకాలివ్వటమే ఆచరణలో జరుగుతుందని అన్నారు.

×—

సహకార రంగ ప్రాముఖ్యంపై కేంద్ర సహకార మంత్రి శ్రీ డే వివరణ

పైదరాబాదు, నవంబరు 12

భారత ప్రధాని సూచించిన ఆర్థిక విధానమే నేడు అమలుజరుగుతున్నదని దీనిలో సహకార రంగం ప్రధానపాత్ర నిర్వహిస్తున్నదనీ కేంద్ర సహకార-కమ్యూనిటీడెవలప్‌మెంట్ శాఖమంత్రి శ్రీ యస్. కె. డే అన్నారు. ప్రభుత్వ ప్రైవేటురంగాలమధ్య సహకారరంగం వారధివంటిదన్నారు.

హైదరాబాదు కోవరేటివు యూనియన్ ఆధ్వర్యాన సహకారసప్తాహము సందర్భములో ఏర్పరుచబడిన గోష్ఠిలో ప్రసంగిస్తూ, పనులుచేటురంగము మీద పరిమితులు విధించకపోతే అది ఆర్థిక విధానంమీద గుత్తాధిపత్యాన్ని నెలకొల్పుతుందనీ అది చాల ప్రమాదకర పరిణామమనీ శ్రీ డే వివరించారు.

అధికారుల నిరంకుశ వైఖరి వల్ల ప్రభుత్వరంగం చురుకుగా పనిచేయలేదన్నారు. కనుక సహకార రంగము మధ్యమార్గమని వీరు చెప్పారు. ఆఖరికి కమ్యూనిస్టు దేశాలు కూడా ఈ విషయాన్ని గమనించాయని శ్రీ డే వివరించారు.

సహకార రంగం తనకు తగిన స్థానాన్ని పొందాలంటే ప్రజలంతా విద్యావంతులు కావాలని అన్నారు.

యుగోస్లావియా అణువిధానం

భారతదేశంలోని యుగోసావ్ రాయబారి వివరణ

కలకత్తా, నవంబరు 12

యుగోస్లావియా గూడా భారత దేశమువలె అణుశాంతిని తయారు చేయదు, అణువిజ్ఞానవ్యాప్తి నిరోధాని కయి ఒప్పందం మీద సంతకం చేయడానికి సిద్ధముగాఉన్నదని భారతదేశంలోని యుగోస్లావ్ రాయబారి డాక్టరు రాడోజ్‌ఉవాలిక్ నేడన్నారు.

యుగోస్లావియా గూడా అణ్వాయుధ సంపత్తిగల రాజ్యాలను వాని అణుఆయుధ నిల్వలను తగ్గించమని కోరగలదని వీరు సూచించారు.

మహారాష్ట్రలో గోవా సంలీన సమస్య

అధికారపార్టీ ఇందుకు చర్యలు తీసికొనకపోతే తాము ప్రభుత్వాన్ని బలపరచమని ప్రజాసోషలిస్టుల ప్రకటన

పాంజిం, నవంబరు 12

గోవాను మహారాష్ట్రలో విలీనము చేయుటకు అధికార పార్టీ అయిన మహారాష్ట్రవాది గోమంతక్ పార్టీ చర్యలు తీసికొనకపోయినట్లయిన, తాము వారి ప్రభుత్వాన్ని బలపరచమని గోవా శాసన సభలోని ఇద్దరు ప్రజాసోషలిస్టుసభ్యులు ప్రకటించారు.

విలీనానికి పెట్టిన గడువు దగ్గరకు వస్తున్నది కనుక అందుకు తగిన చర్యలను వెంటనే తీసికొనవలెనని వీరిరువురూ చేసిన ప్రతిపాదనలో పేర్కొన్నారు.

ధార్వాడలో విద్యా సప్తాహం

ఆగ్నేయాసియాలో శాంతి అమెరికా లక్ష్యమని దౌత్యాధికారి వివరణ

ధార్వాడ, నవం 12

"ఆగ్నేయాసియాలో మాలక్ష్యం శాంతి. వివిధదేశాల ప్రజలు తమ వ్యవహారాలను తామే నిర్ణయించుకోగల, తమ విధానాలను తామే రూపొందించుకోగల తమ ఆర్థిక, సాంఘిక అభివృద్ధి కృషి చేసుకోగల శాంతి స్థాపనే అక్కడ మాధ్యేయం," అని అమెరికన్ దౌత్య అధికారి ఒకరు ఇక్కడ కర్నాటక విశ్వవిద్యాలయ విద్యార్థుల సమావేశంలో ఉద్ఘాటించారు.

మద్రాసులోని అమెరికన్ కాన్సులేట్-జనరల్ డిప్యూటీ ప్రధానాధికారి డాక్టర్ రాబర్ట్ డబ్ల్యు. కార్డ్వెల్ బుధవారంనాడు ఈయూనివర్సిటీ రాజకీయ శాస్త్రవిభాగం తెర్సర్ హాలులో "విదేశాంగ విధాన సమస్యలు: వియత్నాం" అన్న అంశంపై ఉపన్యసించారు కర్నాటక యూనివర్సిటీ, అమెరికా సమాచార కార్యాలయంవారూ కలిసి ఏర్పాటుచేసిన విద్యా సప్తాహం కార్యక్రమములో డాక్టర్ కార్డ్వెల్ మాట్లాడారు.

"అమెరికకు ఈదేశాలలో సైనిక స్థావరాలుగానీ, ప్రత్యేక స్థానంగానీ అవసరంలేదు. హనాయ్‌లో పీకింగ్‌లో కమ్యూనిస్టు ప్రభుత్వాలను కూలదోయటము మా అభిమతం కాదు. ఆ ప్రభుత్వాలు దురాక్రమణలను అరికట్టి పొరుగు దేశాలను స్వేచ్ఛగా పనిచేయటమే మాకు కావలసింది" అన్నారాయన.

వియత్నాం యుద్ధాన్ని జాతీయ తంగా పరిష్కరించుకోవటానికి అమెరికా పదేపదే ప్రయత్నించింది. కాని ప్రతిసారీ ఈప్రయత్నాలకు ఆటంకమే ఎదురైంది అన్నారు డాక్టర్ కార్డ్వెల్.

ఆయన ఇంకా ఇట్లా చెప్పారు: "హనాయ్‌ని పదేపదే హెచ్చరించడం జరగ్గా ది సమాలోచనకు ఎన్నో మార్గాలు ఉన్నాయి. అనేకమంది ఈ విషయంలో సహాయపడతామన్నారు. కాని హనాయ్ శాంతిపట్ల ఏ మాత్రం ధ్యాస ఉన్నట్లు కనపడదు. దక్షిణ వియత్నాంని కబళించటానికి దోహదమిచ్చే పరతులమీద తప్ప మరొక విధంగా అది శాంతిపట్ల ఆసక్తి చూపదు."

అమెరికా తదితర దేశాలు శాంతి స్థాపనకు చేసిన అనేక ప్రతిపాదనలను ప్రస్తావించి, డాక్టర్ కార్డ్వెల్, గత నవంబరులో ప్రెసిడెంట్ జాన్సన్, ప్రభుత్వంతో సైగాన్ పేపరుతగా చర్చలు జరపటానికి అమెరికా సిద్ధముగా ఉన్నదని చేసిన ప్రతిపాదన గురించి పేర్కొన్నారు. ఈప్రతిపాదన మోసంతో కూడినట్టిదని హనాయ్ పీకింగు, దీన్ని తిరస్కరించాయి అని ఆయన చెప్పారు.

రాష్ట్రపతి రాధాకృష్ణన్, సమితి ప్రధాన కార్యదర్శి, శ్రీ యు థాంట్ ప్రసంగించారు. శ్రీ యు థాంట్ తమ ప్రసంగంలో, అనేక అభివృద్ధి దేశాలు వారూ చేసిన శాంతి సంభాషణల ప్రతిపాదనలు విఫలం కావటం గురించి డాక్టర్ కార్డ్వెల్ ప్రస్తావించారు.

దక్షిణ వియత్నాంలో శాంతి స్థాపనకు అవసరమైన ముఖ్య విషయాలు గురించి చెబుతూ డాక్టర్ కార్డ్వెల్, దక్షిణ వియత్నాం విదేశాంగమంత్రి ప్రతిపాదించిన నాలుగుసూత్రాల పథకాన్ని అమెరికా ఆమోదించింది అన్నారు. ఈపథకంలోని అంశాలు ఇవి: (1) దక్షిణవియత్నాంలో దురాక్రమణను, విధ్వంసక చర్యలను అంతమొందించటం, (2) తన భవిష్యత్తును తాను నిర్ణయించుకొనే స్వేచ్ఛ దక్షిణ వియత్నాం ఉండనీయటము, (3) సైనిక చర్యలు ఆపుచేయటము, దక్షిణ వియత్నాం నుండి విదేశీ సైన్యాల ఉపసంహరణ (4) దక్షిణ వియత్నాం ప్రజల స్వాతంత్ర్యానికి గట్టిహామీ, ఈసూత్రాలను అమలు జరపటమంటే 1954 జెనీవా ఒడంబడికల ప్రాతిపదిక లక్ష్యాన్ని నెరవేర్చుట మవుతుందని డాక్టర్ కార్డ్వెల్ చెప్పారు.

రక్షణ నిధికి విరాళాలు

భువనగిరి, నవంబరు 12

రక్షణనిధికి భువనగిరి తాలూకా ఆఫీసులోని వాలుగోతరగతిఉద్యోగులు ఇంకా గుమాస్తాలు కలిసి తమ ఒక రోజు వేతనాన్ని విరాళముగా ఇచ్చారు. వీరు ఇచ్చిన మొత్తము 188రూ. డిప్యూటీ కలెక్టరు కార్యాలయ ఉద్యోగులు కూడా ఒక రోజు వేతనాన్ని మొత్తము 88 రూ.లు విరాళముగా ఇచ్చారు.

చంద్రాపురా ధర్మల్ విద్యుత్ కేంద్రం

నవంబరు 14న ప్రారంభోత్సవం

కలకత్తా, నవంబరు 12

చంద్రాపురా ధర్మల్ విద్యుచ్ఛక్తి కేంద్రాన్ని నవంబరు 14 (ఆదివారం) నాడు స్వర్గీయ ప్రధాన మంత్రి జవాహర్‌లాల్ నెహ్రూ స్మృత్యర్థము ఆయన 75వ జయంతివాడు అంకితము చేస్తారు. ఇండియాలోకెల్లా పెద్దదగు 8 ధర్మల్ విద్యుత్కేంద్రాలలో ఇదొకటి.

ఈ ప్రాజెక్టు బీహారు రాష్ట్రములో హజారిబాగ్ జిల్లాలో ఉన్నది. దామోదర లోయ అభివృద్ధి పథకాలలో ఇదొక ముఖ్యపథకం.

ఈ విద్యుత్కేంద్రాని నిర్మాణానికి అయిన ఖర్చు యావత్తు అమెరికా సహాయ కార్యక్రమం పథముగా లభించింది. అమెరికా ఈ పథకానికి డాలర్లు గాని, రూపాయలుగాని మొత్తము 42 కోట్ల 40 లక్షల రూపాయల (890లక్షల డాలర్ల) మేరకు ఋణాలు ఇచ్చింది. ఈ పథకానికి కావలసిన దిగుమతులనిమిత్తం, స్థానిక ఖర్చులకు ఈ సహాయ ధనము వినియోగపడింది.

దామోదర్‌లోయ అభివృద్ధి సంస్థ అధ్యక్షులు శ్రీ డి. కె. వర్మన్ ఆదివారంనాటి ఉత్సవానికి అధ్యక్షత వహిస్తారు నవంబరు 14 ఆదివారము ఉదయము 9-30గంటలకు ఈ సమర్పణోత్సవం జరుగుతుంది. ఇండియా అమెరికా అంతర్జాతీయ అభివృద్ధిసంస్థ కార్యాలయము డిప్యూటీ డైరెక్టరు డబ్ల్యు. కార్టర్ ఈస్, కలకత్తాలో అమెరికన్ కాన్సులేట్ - జనరల్ డిప్యూటీ ముఖ్యాధికారి రోబర్ట్ డబ్ల్యు. హోర్గన్ అమెరికా ప్రభుత్వం తరపున ఈ ఉత్సవంలో పాల్గొంటారు.

చంద్రాపురా కేంద్రంలో ఒక్కొక్కటి 1,40,000 కిలోవాట్ల శక్తిగల టర్బోజనరేటర్లు ఏర్పాటు చేశారు. వీటిలో మొదటిది 1964 అక్టోబరులో నిర్మాణం పూర్తి అయింది. రెండవది ఆతరువాత పదునెలలకి పనిలో ప్రవేశించింది. మూడవది ఇప్పుడు నిర్మాణంలో ఉన్నది.

ఈ కేంద్రం దామోదరలోయ అభివృద్ధి పథకాలలో ముఖ్యమైనది. బీహారు, బెంగాలు ప్రజల సంక్షేమానికి ఈ దామోదరలోయ అభివృద్ధి ప్రణాళిక ఉద్దేశించబడింది.

బంగారు బాండ్ల కొనుగోలు

జంట నగరాల వర్తక సంఘాలవారి కృషి

హైదరాబాదు, నవంబరు 12

జంటనగరాల్లోని వివిధ వర్తక సంఘాలు మొన్నటి దినము శ్రీ పన్నాలాల్ పిట్టి కార్యాలయము వద్ద సమావేశమై జాతీయ రక్షణ నిధికి వర్తకసంఘాలవారు బంగారుబాండ్లను కొనే విషయమై చర్చించారు.

మన ప్రధాని హైదరాబాదుకు విచ్చేయులోపుగా వర్తకులు బంగారు బాండ్లలో పెట్టుబడి పెట్టు విషయమై తీవ్రమైన ప్రచారము జరపాలని ఈ సమావేశంలో తీర్మానించడమైంది.

ఇందునిమిత్తమై ఈ క్రింద పేర్కొన్న సభ్యులతో ఒక సంఘాన్ని ఏర్పాటు చేయడమైంది. శ్రీ పన్నాలాల్ పిట్టి వైస్ ఛైర్మన్, శ్రీ సీతయ్యగుప్త, శ్రీ కల్వ సత్యనారాయణగుప్త కన్వీనర్లు, శ్రీ యు కు లు జవారీలాల్ గుప్తా, జాలూరు వీరేశలింగంగుప్త, చగన్‌లాల్ విజయవర్గీయ, టోకర్సీ లాల్జీకపాడియా, ఎర్రం సత్యనారాయణ, సోమాచేరు శేశ్వరరావు, రామకిషన్ ధూత్, జగన్నారాయణ్ రతి

సాగర్ డామ్‌కు షట్టర్‌ల అవశ్యకత

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి వెల్లడి

హైదరాబాదు, నవం 12

నాగార్జునసాగర్ డామ్‌నుండికృష్ణా డెల్టాలోని రెండోపంటకు గాను నీరు సరఫరా జాగలిగితే వచ్చే సంవత్సరం నుండి 10లక్షల టన్నుల అదనపు దిగుబడి లక్ష్యం కాగలదని నేడు ఇక్కడ ప్రతికా విలేఖరులతో ముచ్చటిస్తూ ఆహార, నీటిసరఫరామంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి వెల్లడించారు.

డామ్‌కు కావలసిన షట్టర్ బులేళకు సమకూర్చబడితే సాగర్‌లో కృష్ణా డెల్టాలోని 10లక్షల ఎకరాల భూమి సాగుదలకు కావలసిన నీటిని జాగ్రత్త పరచవచ్చునని శ్రీ సుబ్బారెడ్డి వివరించారు. సాగర్‌కుకావలసిన షట్టర్‌లకు మొత్తం 3 కోట్ల రూ.లు అవసరముంటుంది. ఖర్చుకు విదేశీ మారక ద్రవ్యం అవసరంలేదు. ఈవిషయాన్ని కాను కేంద్ర ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యంకు తెలియజేయగా, వారు సముఖంగానే పరిశీలిస్తానని హామీ ఇచ్చారని మంత్రి చెప్పారు.

ప్రాజెక్టులోని అయకట్టును పూర్తిగా నిర్మించి నీటిని కేంద్రీకరించే వరకు కృష్ణా డెల్టాలోని రెండో పంటకు కావలసిన నీరును డామ్‌లో రిజర్వుచేసే ఈనీరును వినియోగించుకోవచ్చునని వారు అన్నారు.

బ్రిటిష్ ప్రభుత్వంచే రొడీషియాపై ఆంక్షల విధింపు

భద్రతాసమితి సమావేశాన్ని కోరినట్లు కూడా పార్లమెంటులో విల్సన్ ప్రకటన

లండన్, నవంబరు 12

రొడీషియా ఏకపక్షంగా స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకొనుటను అక్రమ చర్యగా బ్రిటిష్ ప్రధాని విల్సన్ ప్రకటించారు.

ఇయాన్ స్మిత్ తెల్లజాతులమైనార్టీ ప్రభుత్వం ఈ అక్రమ చర్యకు పూనుకున్నదానికి ప్రతీకారంగా, బ్రిటిష్ ప్రభుత్వం ఆర్థిక, తదితర ఆంక్షలను విధించింది- స్టెర్లింగ్ ప్రాంతము నుండి రొడీషియా తొలగింపు ఆ దేశానికి బ్రిటన్ పంపుకున్న సహాయ అవుపల, రొడీషియా పొగాకు కొనకుండుట ఇట్టి చర్యలలో కొన్నిఅని పార్లమెంటులో విల్సన్ ప్రకటించారు.

ఐక్యరాజ్య సమితిలోని బ్రిటన్ యొక్క శాశ్వత ప్రతినిధి భద్రతా సమితిసమావేశముఏర్పాటుచేయునట్లు చూడుమన్నామని విల్సన్ చెప్పగానే, "ఎందుకు" అని ఒక కన్సర్వేటివు సభ్యుడు ప్రశ్నించారు.

మరం భద్రతాసమితి సమావేశాన్ని కోరకపోతే మరొకరుకోరవచ్చు. అందుచేత చొరవనమన దేశమే ఉండాలని విల్సన్ వివరించారు- చివరి సమాధానం చెబుతున్నపుడు "అర్థంలేనిచర్య" అంటూ కన్సర్వేటివ్ సభ్యులు కేరలు వేశారు.

భద్రతాసమితి సమావేశం జరుగునట్లు చూచుటకే తామన్నెల్లు వ్యవహారాల మంత్రి మైఖేల్ స్టీవర్టు న్యూయార్కు వెళుతున్నారని విల్సన్ ప్రకటించారు.

రొడీషియా పరిణామాలను తామన్నెల్లు రాజ్యాలకు తెలుపుతున్నామని కూడా విల్సన్ చెప్పారు.

తిరుగుబాటు ప్రభుత్వముతో తమ సంబంధాలు తెంచుకొన్నామని పాలిస్బరీలో బ్రిటిష్ హైకమిషనర్ ఉపసంహరిస్తున్నామని, బ్రిటన్‌లోని రొడీషియా హైకమిషనరును వెళ్ళమని కోరినామనికూడా బ్రిటిష్ ప్రధాని చెప్పారు.

అత్యవసర పరిస్థితిలో పారిశ్రామిక సంబంధాలు

చర్చించేందుకు వచ్చేనెల సదస్సు

హైదరాబాద్, నవంబరు 12

యజమానులు, ఉద్యోగులు ఉపయోగపడడానికి అత్యవసర పరిస్థితి కాలంలో పారిశ్రామిక సంబంధాలను గురించి చర్చించేందుకుగాను సదస్సు నొకదాన్ని ఏర్పాటు చేయాలని, హైదరాబాద్‌లోని కార్మికుల విద్యా ప్రాంతీయకేంద్రం నిర్ణయించింది. ఈ సదస్సు డిశంబరు 18 నుంచి 20 తేదీ వరకు మూడురోజులు జరుగుతుంది.

డాక్టర్ రాజ్‌బహదూర్ గౌడ్, ఈ సదస్సుకు అధ్యక్షుడుగా వుంటారు. వైజ్ఞానికశాఖలో లెక్చరర్ శ్రీ జగన్ మోహన్‌రావు, ఆంధ్రప్రదేశ్ ఫెడ్‌యూనియన్ కాంగ్రెస్ సభ్యుడు శ్రీ అమ్‌లోక్‌రామ్, ఇండియన్ నేషనల్ ఫెడ్‌యూనియన్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ నవాజ్‌ఖాన్, జీతాలు ధరలు పారిశ్రామిక సంబంధాల యంత్రాంగం, వైజ్ఞానిక నిర్ణయాలను గురించి ప్రత్యేక వ్యాసాలు చదువుతారు.

సర్వశ్రీ మహదేవ్ సింగ్, ఎస్. బి. గిరి, గోవిందాచారి, జి. సంజీవరెడ్డి, మక్దూంమొహియొద్దీన్, టి. అంజయ్య, ఎం.ఎం. హాషిం, జి. వెంకటస్వామి, ఎల్.ఎం. రామస్వామి, కె.ఎల్.మహీంద్రా, అర్జూర్ కుర్షిద్ వంటి ప్రముఖ కార్మిక నాయకులను, ఈ సదస్సులో పాల్గొనడానికి ఆహ్వానించారు. దీనిలో పాల్గొనడానికి పబ్లిక్ రంగములో యేర్పాటుచేయబడిన సంస్థల ప్రతినిధులను, యజమానుల ప్రతినిధులను, విద్యాసంస్థలు, విశ్వవిద్యాలయాల ప్రతినిధులను కూడా ఆహ్వానించారు.

ఈ సదస్సుకు అందరూ హాజరు కావచ్చును.

రొడీషియా మెజారిటీ ప్రభుత్వానికేఇండియాగుర్తింపు

న్యూఢిల్లీ, నవం 12

ఏక పక్షంగా అధికారాన్ని లాగు

జాగ్వావీ సిలికేట్ ఫ్యాక్టరీలో ప్రేలుడు ప్రమాదం

ఇద్దరికిమృతి ముగ్గురికిగాయాలు

అహ్మదాబాద్, నవం 12

ఇక్కడికి సమీపంలోవున్న జాగ్వావీ ప్రాంతంలోని సిలికేట్ ఫ్యాక్టరీలో నిన్న జరిగిన ప్రేలుడు ప్రమాదంలో ఇద్దరు కార్మికులు చనిపోయారు, ముగ్గురు గాయపడినారు.

ఫ్యాక్టరీలోని గ్యాస్ పైప్‌లో రంధ్రం పడి ప్రేలుడు సంభవించిందని పోలీసులు వెల్లడించారు. ఈ ప్రేలుడు గురించి దర్యాప్తు ఇంకా కొనసాగుతున్నది.

హవల్దారు పోతరాజుకు గుంటూరులో ఘన సన్మానం

గుంటూరు, నవంబరు 12

నగరంలోని అన్నిరాజకీయపార్టీలు సంస్థల ఆధ్వర్యాన హవల్దారు పోతరాజుకు ఘనమైన సన్మానం జరిగింది.

ఈ సందర్భములో ప్రసంగిస్తూ ప్రతి యువకుడూ సైన్యంలో చేరి దేశాన్ని రక్షించాలని దేశరక్షణకు పూనుకోవాలని శ్రీ పోతరాజు యువకులకువిజ్ఞప్తి చేశారు. సైన్యంలో ఆంధ్రులుకక్కువ మంది వున్నారని అందుచేత తగినంత మంది ఆంధ్ర యువకులు సైన్యములో చేరాలని అన్నారు.

రక్షణకుపయోగపడే పరిశ్రమలకు అప్పులివ్వడములో ప్రాధాన్యము

లోకసభలో ఆర్థిక శాఖఉపమంత్రి వివరణ

న్యూఢిల్లీ, నవంబర్ 12

దేశ రక్షణకు ఉపయోగపడే పరిశ్రమలకు అప్పులివ్వటములో ప్రాధాన్యమివ్వాలని పరిశ్రమల ఆర్థిక సహాయక సంస్థ నిర్ణయించినట్లు ఆర్థిక శాఖ ఉపమంత్రి లోక సభలో చెప్పారు.

అప్పులివ్వడంలో ఏయేవిషయాలను బట్టి ప్రాధాన్యమును నిర్ణయిస్తారో కూడా ఆర్థిక శాఖ ఉపమంత్రి వివరించారు:

(1) దేశరక్షణచర్యలకు ఉపయోగపడే పరిశ్రమలకు ప్రత్యేక ప్రాధాన్యాన్ని యిస్తారు. (2) తరువాత వ్యవసాయాధారిత ముఖ్యముగా ఆధికోత్పత్తి కిసాయపడేవాటికి ప్రాధాన్యము ఇస్తారు.

(3) దేశపు పెరుమతులను అధికరించేయుటకు వుపయోగపడే ప్రాకెట్టులనూ, (4) దిగుమతి చేసుకొనబడుతున్నటువంటి సరుకులను ఉత్పత్తి చేసి, దిగుమతుల తగ్గింపునకుతోడ్పడే పారిశ్రామిక సంస్థలకు ప్రత్యేక ప్రాధాన్యాన్నిస్తారు.

ఉత్తరప్రాంత రాష్ట్రాలలో ప్రభుత్వ రంగంలో కాగితం మిల్లులస్థాపన

రాజ్యసభలోపరిశ్రమలుసన్నయిల శాఖ ఉపమంత్రి వివరణ

కొత్తఢిల్లీ, నవం 12

ఉత్తరప్రదేశ్, అస్సాం, మధ్యప్రదేశ్, బిహారు రాష్ట్రాలలో పల్పు-పేపరు, ప్రభుత్వరంగములో ఏర్పరచదలచిన న్యూస్-ప్రింట్ కాగితపు మిల్లు ప్రాజెక్టులపై అందిన నివేదికలను కేంద్రప్రభుత్వం పరిశీలిస్తున్నది.

ఈ ప్రాజెక్టులన్నీ వాల్గవ ప్రణాళిక కుదిమెదిగులు దిద్దుతున్న ప్రణాళిక సంఘ నిర్ణయాలపై ఆధారపడి వున్నాయని పరిశ్రమలు-సన్నయిల శాఖ ఉపమంత్రి రాజ్యసభలో చెప్పారు.

1.5 లక్షల టన్నులన్యూస్ ప్రింట్ కావలసి ఉండగా, చేహామ్యూస్ ప్రింట్ ఫ్యాక్టరీ 80వేల టన్నులు మాత్రమే ఉత్పత్తి చేస్తున్నదని శ్రీటి యస్.సింగ్ రాజ్యసభలో చెప్పారు.

ప్రస్తుతం తెల్లకాగితం కొరత అధికముగాఉన్నదనీ, దానికే కొన్ని వార్తా పత్రికలు వాడుకొంటున్నాయనీ అన్నారు.

ప్రాంతీయ కేంద్రాలకు విస్తృత అధికారాలు

ప్రాంతీయ రేడియోకేంద్రాలు డైరెక్టర్ల సమావేశ నిర్ణయాలు

న్యూఢిల్లీ, నవం 12

రాష్ట్రాలలోని రేడియోకేంద్రాలు కమనీలుబట్టి జాతీయకార్యక్రమాలను రిలే చేయవచ్చని మూడు రోజులుగా ఇచ్చట జరుగుతున్న రేడియో స్టేషన్ డైరెక్టర్ల సమావేశం నిశ్చయించింది.

ఈ సమావేశానికి రేడియో-సమాచారశాఖామంత్రిణి శ్రీమతి ఇందిరా గాంధీ. సమాచారశాఖ జాయింట్ కార్యదర్శి శ్రీ వర్మకూడా హాజరయినారు.

ప్రాంతీయ కేంద్రాలకు అధిక బాధ్యతలను అప్పగించాలని కూడా ఈ సమావేశం తీర్మానించింది.

ప్రాంతీయ కేంద్రాలు సమావేశాన్ని సంవత్సరానికి నాలుగు సార్లు జరుపాలని తీర్మానించారు. ఇంతకు పూర్వము కూడా ఇట్టి సమావేశాలు జరుగుతూ ఉండేవి. కాని 1962లో చైనా దురాక్రమణతర్వాత వీటిని జరుపుటమానివేశారు.

రష్యాకు మహారాష్ట్ర నుండి అరటిపండ్ల ఎగుమతి

పండ్లు మంచిస్థితిలో అచ్చటికి చేరినట్లు వార్త

బొంబాయి, నవం 12

రష్యాకు మహారాష్ట్ర మార్కెటింగ్ కోసరేటివు సొసైటి పంపిన 800టన్నుల అరటిపండ్లూ ఒడెస్సా రేవుకు మంచిస్థితిలో చేరినట్లు, అచ్చటి మనరాయబారి జనరల్ కౌబుల్ ద్వారా తెలిపారు.

రష్యాకు అరటిపండ్లు పంపటం ఇదే తొలిసారి. 1963 లో ఒక సారి పంపారు. కాని అవి అచ్చటికి చేరేటప్పటికే చెడిపోయాయి.

ఇవుడు పండ్లను జాగ్రత్తగా పరిప్యాక్‌చేసి పంపారు. అట్టిలకు 285 లేదీన, శీతల గోదాములున్న నౌకలో వీటిని పంపారు. ఈ నౌక నవంబరు 8వ తేదీన ఒడెస్సాచేరింది.

అల్గాన్‌జిల్లా ఉత్పత్తిదారుల సహకారసంఘం స్టేట్ చేయింగ్ కార్పొరేషన్ సహకారంతో వీటిని ఎగుమతి చేసింది.

ఒక్కరోజులో 11సార్లు పాకిస్తాన్‌చే కాల్పుల విరమణ ఉల్లంఘన

కొత్తఢిల్లీ, నవం 12

నవంబర్ 9-10 తేదీలలో మొత్తం పదకొండుసార్లు పాకిస్తాన్ సైన్యాలు డోగ్రాయి ప్రాంతంలో కాల్పుల విరమణను ఉల్లంఘించాయి. భారత సైనికస్థావరాలమీద కాల్పులు పాల్పడటం. కందకాలు ప్రత్యక్షం, బంకర్లు నిర్మించటం వంటి కార్యక్రమాని ఉపక్రమించి, కాల్పుల విరమణను ఉల్లంఘించాయి.

నవంబరు 8-9 తేదీలలో ఫిరోజ్‌పూరు ప్రాంతంలో మనసైనిక స్థావరాలపై కాల్పులు జరిపారు.

నవంబరు 8వతేదీన ఖేంకరన్‌రంగంలో పాకిస్తాన్ సైనికులు కందకాలు త్రవ్వారు.

పఠాన్కోట్‌రంగంలోనవంబరు 8వతేదీన పాకిస్తాన్‌విమానాలు మూడు సార్లు మన గగన సీమను అతిక్రమించాయి.

రాంచీ భారీ ఇంజనీరింగ్ ఫ్యాక్టరీలో పాక్ కత్తులు

రాజ్యసభలో పరిశ్రమల డిప్యూటీ మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, నవం 12

రాంచీలోని భారీ ఇంజనీరింగ్ కార్పొరేషన్‌లో పాకిస్తాన్ సుమారువెయ్యి కొందరు వ్యక్తులు పనిచేస్తారని పరిశ్రమల సహాయ డిప్యూటీమంత్రి శ్రీ బిజుపేద్ద మిశ్రా వేరు రాజ్యసభలో చెప్పారు.

ఈ ఇంజనీరింగ్ ఫ్యాక్టరీలోని స్టోర్స్‌లో కరచుగా జరుగుతున్న అగ్నిప్రమాదాలు గురించి దర్యాప్తువల్ల పనిజరిగిందని శ్రీ పి. మిశ్రా అడిగిన ప్రశ్నకు మంత్రి పై విధంగా జవాబు చెప్పారు. 28 ఆగస్టున ఫ్యాక్టరీలో జరిగిన అగ్నిప్రమాదం వాడు ప్యాకింగ్ కేసులపెనుక దాక్కొ దానికి ప్రయత్నించిన ఒకవ్యక్తిని అరెస్టు చేసారని, కూడా మంత్రి వివరించారు.

నల్లిమెటరి ప్రశ్నకు డిప్యూటి మంత్రి సమాధానమిస్తూ ప్రస్తుతం ఫ్యాక్టరీలో రక్షణ ఏర్పాటు చేయబడినాయని చెప్పారు.

బంగారు బాండ్ల పథకానికి పార్లమెంటు సభ్యుల ప్రోత్సాహము

కొత్తఢిల్లీ, నవంబరు 12

కాంగ్రెసు అధ్యక్షులు చెప్పినట్లు నెహ్రూ జయంతిని బహ్మాండముగా జరుపాలని కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశములో భారత ప్రధాని శ్రీ శాస్త్రి చెప్పారు.

నెహ్రూ జన్మదినంనాటికి రెండు లక్షలగ్రామములకుగాను పేదరికంలేనివి అన్న లక్ష్యాన్ని సాధించేట్లుకృషిచేయుమని సభ్యులకు ప్రధానివిజ్ఞప్తి చేశారు.

ఈ విజ్ఞప్తిని పురస్కరించుకుని పదకొండుగురుసభ్యులు మొత్తం 29,000 గ్రామాల బంగారాన్ని బంగారు బాండ్ల పథకముకింద ఇచ్చారు.

ప్రెస్ క్లబ్‌లో కవితా గోష్ఠి

హైదరాబాదు, నవంబరు 12

ప్రెస్ క్లబ్ 14వ తేదీ ఆదివారం సాయంత్రం5-30గంటలకుదేశరక్షణా ప్రబోధం ప్రధానాంశంగాకవితాగోష్ఠి జరుగుతుంది.

ప్రఖ్యాత కవి శ్రీ కాళోజీ నారాయణరావు గోష్ఠికిఅధ్యక్షత వహిస్తారు. శ్రీ యుతులు సి. నారాయణరెడ్డి, అరిపిరాల విశ్వం, లోయి శ్రీ మన్న, దిగంబర కవులూ గోష్ఠిలో పాల్గొంటారు.

హైదరాబాద్-ఎ

ఆదివారం నవంబర్ 14

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతమ్, 6-40 అం-వా. 6-45 భక్తిరంజని, (విజయవాడనుండి రిలే), 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 లలితసంగీతం 7-30 అమరవాణి 7-45 ఓంకార్ నాథ్ ఠాకూరు, 8-00 అం-వా, 8-15 సంకీర్తనము 8-30 మరాటి (లోకలకు 9-00 బిస్మిల్లాఖాన్ 9-30 కన్నడ (లోకలకు 10-0 నర్గం 11-0 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 చిత్రజగత్ 1-00 రంగవల్లి 1-30 అం-వా, 1-40 హిం-వా, 1-50తె-వా, 2-00 ప్రాదేశిక సంగీత 2-10 ఉ-వా, 2-20 బాలవినోదం 3-00 బాటిక (విజయవాడ నుండి రిలే), 4-00 ప్రసారసమాప్తి.

సా॥ 5-30స్థానిక ప్రకటనలు, 5-35 విజయవాడ వలె, 6-00 అం-వా, 5-05విజయవాడవలె,6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 ప్రస్తుతాంశం, 6-30 వ్యావసాయిక విషయాలు 7-00 తె-వా, 7-15 దీక్షధరలు, 7-30 సమస్యాపూరణం (విజయవాడ నుండిరిలే). 7-45 నెహ్రూ ఆదేశించిన సహకార సూత్రాలు ప్రసంగం 8-00 పురాతన ఆధునిక సంధాన 8-20 ప్రసంగం 8-30 ఢిల్లీ నుండి రిలే, 8-45 పరిచయప్రతం 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 నెహ్రూ శీ పసీయత్ రూపకం (తెలుగు) (విజయవాడనుండి రిలే) 10-0 ప్రసంగం (ఉర్దూ)10-15 రవిశంకర్: సితార్ అలీ అక్బర్ ఖాన్, సరోద్ 10-30 అం-వా, 10-35 ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

89.42 మీ (3355 కిలోసై)

(హైదరాబాద్ మాత్రమే)

ఉ॥ 6-30 హైదరాబాదు ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

8-00 హైదరాబాద్ ఎ వలె, 8-30 శ్రీ పుష్పగిరి, కుప్పస్వామి; వయొలిన్ ఎ, వెంకటేశ్వరరావు: మృదంగం 9-30 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

(హైదరాబాద్ మాత్రమే)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె, 2-10 గానసుధ 2-30 హైదరాబాద్ ఎ వలె 4-00 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥5-30 హైదరాబాదు ఎ వలె. 7-00 తె-వా. 7-15 హైదరాబాదు ఎ వలె, 8-30 చిత్రగీతి 8-45 హైదరాబాదు ఎ వలె, 9-15 ఆంగ్లములో 9-30 హైదరాబాదు ఎ వలె, 10-0 అరియక్కుడి రామానుజ అయ్యంగారు 10-30 హైదరాబాద్ ఎ వలె, 10-35 ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని: 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 ప్రాంతీయ 7-30 అమరవాణి (హైదరాబాదు నుండి రిలే) 7-45 సుబద్ధ సంగీత 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 బొమ్మలుపిల్లు 9-00 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 శ్రీ వసంతమ్మ 1-00 రంగవల్లి హైదరాబాద్ నుండిరిలే), 1-30 అం-వా, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

3-00 'జనని జన్మభూమి' బాటిక థామస్ హార్డీ 'ది రిటర్న్ ఆఫ్ ది నేటివ్' కు రేడియో అనువరణరచన: హితశ్రీ (యస్. వి. యస్. ప్రసాదరావు) సమర్పణ, సి. రామమోహనరావు 4 0 ప్రసారసమాప్తి.

సా॥ 5-30స్థానికప్రకటనలు, 5-35 ఆనంద పాదం సంగీత రూపకం రచన: వి. శివరామరావు 6-00 అం-వా, 6-05 పద్య పఠనం, 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25ప్రస్తుతాంశము, (హైదరాబాద్ నుండి రిలే) 6-30 వ్యావసాయిక విషయాలు, (హైదరాబాద్ నుండి రిలే), 7-00 తె-వా, 7-15 హైదరాబాదు వలె, 7-30 వాకు వచ్చిన నెహ్రూ రూపకం సమర్పణ, అరవి 8-00 పురాతన ఆధునిక సంధాన రూపకం (హైదరాబాద్ నుండి రిలే), 8-30ఢిల్లీ మదిరిలే, 8-45 విరామ సంగీతం, 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం-వా, 9-15 ఆంగ్లములో, 9-25 విరామ సంగీతం 9-30 నెహ్రూ శీ పసీయత్ హిందీ రూపకమునకు తెలుగు హిందీమాతృక విమ ప్రభాకర్ 10-0 తె. వసంతమ్మ 10-30 అం-వా, 10-35 ప్రసార సమాప్తి.

యంత్ర నిర్మాణాభివృద్ధిపై కొత్త డాక్యుమెంటరీ చిత్రము

బొంబాయి, నవం 12

యంత్ర నిర్మాణ పరిశ్రమాభివృద్ధి ద్వారా నవ భారత నిర్మాణము అన్న పేరిట ఫిల్మ్స్ శాఖ కొత్తగా తీసిన డాక్యుమెంటరీ చిత్రము నేడు దేశవ్యాప్తంగా విడుదల అయింది. భారత దేశంలో తయారైన వివిధ యంత్రాలకూ, యంత్ర పరికరాలకూ విదేశాలలో గిరాకీ పెరిగేలా చెయ్యడానికీ, విదేశీయుల దృష్టిని ఆకర్షించడానికీ ఉద్దేశించిన ఈ చిత్రములో దేశములో యంత్ర నిర్మాణ పరిశ్రమ ఎంత శీఘ్రముగా అభివృద్ధి చెందిందీ వివరించారు.

భారతీయ వార్తా చిత్రం

నేడు దేశ వ్యాప్తంగా విడుదల అయిన భారతీయ వార్తా చిత్రములో ట్రాంబేలో కొత్తగా నెలకొల్పిన ఎరువుల ఫ్యాక్టరీ శాలూరు దృశ్యాలకు మొక్కువ ప్రాధాన్యం కల్పించారు. ఈ ఫ్యాక్టరీలో జేటా 420,000 టన్నుల నత్రజని యెరువులు తయారు చేస్తారు. ఈ వార్తా చిత్రములో అమృత్సర్‌లో స్వాజా మొయినుద్దీన్ చిష్టి దరగాలో ఏటాజరిగే ఉరుసుశాలూరు దృశ్యాలు కూడా చూపారు. భారత సైనికులచే ప్రజల కానుకల స్వీకారం, ఆస్ట్రేలియా ఉపప్రధాని భారతప్రధానితో జరిపిన సమావేశం, యుగోస్లావియా సైన్యాధిక వ్యవహారాల శాఖ మంత్రి భారత ప్రభుత్వ విద్యాశాఖ మంత్రితో జరిపిన సమావేశం, భారత ప్రధాని గౌహతి సందర్శన శాలూరు దృశ్యాలు కూడా ఈ చిత్రములో చేర్చారు.

జాన్సన్‌ను హత్య చేస్తానని బెదిరించిన వ్యక్తి అరెస్టు

న్యూయార్క్, నవంబర్ 12

ప్రెసిడెంట్ జాన్‌సన్‌నుహత్యచేస్తానని బెదిరించిన 28 ఏళ్ళ వయస్సు గల ఫ్రాన్సిస్ స్కిల్లన్‌ను నేడు ఇక్కడ అరెస్టు చేశారు. ఇతను రోమ్‌నుండి తప్పిన విమానం నుండి దిగగానే విమానాశ్రయంలో ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్‌వెస్టిగేషన్ వారు నిర్బంధించారు.

స్కిల్లన్ నవంబరు 4వ రోమ్ నుండి జాన్సన్‌కు బెదిరింపుఉత్తరం వ్రాసి పట్టుకావించబడుతున్నది. ఇతనివేరము నిజమని తేలితే 20 సంవత్సరాల జైలుశిక్ష అనుభవించడంతోపాటు 5 వేలడాలర్లు జుర్మానా చెల్లించవలసి వుంటుంది.

కాంట్రాక్టు లేబర్ పద్ధతి తొలగింపునకు కేంద్ర నిర్ణయం

కొత్తఢిల్లీ, నవంబరు 12

కాంట్రాక్టులేబర్ పద్ధతిని పూర్తిగా తొలగించుటకు వీలుగా ప్రభుత్వం చట్టాన్నిచేయ సంకల్పించిందని లోకసభలో కార్మికశాఖ ఉపమంత్రి ప్రకటించారు.

వ్యవసాయ కూలీల స్థితిగతులను మెరుగుపరచుటకు తగిన చర్యలు తీసికొమ్మని కాము రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించబట్లుకూడా వీరు లోకసభలో ప్రకటించారు. వారికని ప్రకటించిన కనీస వేతన చట్టం ప్రకారం వారి కోరికలను తీర్చుటకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని మంత్రి చెప్పారు.

శివ వారం

అత్యద్భుత సాహసోపేత కృత్యములు గల అసమాన చిత్రం

ప్యానిక్ ఇన్ బాంగ్‌కాక్

(టెక్నికలర్ - ఫాన్‌స్కోపు)

(O. S. S 117)

(వయోజనులకు మాత్రమే)

శా॥ పైర్ ఎంజెలి, కెర్విన్ మాథ్యూస్, రాబర్టు హోసేన్.

నౌరంగ్-హైదరాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30

-విజయ రిలీజ్

శ్రీ టి. రామచంద్రరావు

హైదరాబాదు, నవంబరు 12

రాష్ట్ర సమాచార - పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ శ్రీ టి రామచంద్రరావు నేడు విమానం ద్వారా జయపూర్‌కు బయలుదేరివెళ్ళారు.

జయపూర్‌లో జరిగే అఖిల భారత వార్తాపత్రికల సంపాదకుల సమావేశానికి వీరిని ప్రత్యేక డెలిగేటుగా ఆహ్వానించారు. జయపూర్ నుండి శ్రీరావు రాజస్థాన్‌లోని అజగ్రేటి స్థావరాలను దర్శించడానికి వెడుతాయి. అతర్వాత వీరు నవంబరు 20 న హైదరాబాద్‌కు తిరిగివస్తారు.

నలుగురు పాకిస్తానీల నధ,

ఏడుగురికి గాయాలు

షిల్లాంగ్, నవం 12

అస్సాం-తూర్పుపాకిస్తాన్ సరిహద్దులోని గోల్బారాజిల్లా గ్రామం దుబిపై పాకిస్తాన్ సైనికులు శాల్పులు జరుపగా భారత సైనికులు జరిపినఎదురు శాల్పులవల్ల నలుగురు పాకిస్తానీలు చనిపోయారు, ఏడుగురు గాయపడినారు.

4వ సంయుక్త వారం



అశోక్ ప్యారడైజ్

హైదరాబాద్ సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30

మరియు

మోహన్- నిజామాబాద్

4వ సంయుక్త వారం

ప్రతివారిని ఆనందింపజేసే చిత్రం

ఎస్. వి. ప్రొడక్షన్స్:

శ్రీమాన్ ఫంతూష్

శా॥ కిషోర్‌కుమార్, కుమ్ కుమ్, అనూప్‌కుమార్, శివన్ కళ, మోహన్ చోటి, అశాంత, నేవి యాన్‌మిన్, హరిత్, ఛటోపాధ్యాయ.

దర్శకత్వం: శాంతిలాల్ సోని.

సంగీతం: లక్ష్మీకాంత్ ప్యారెలాల్.

ప్యాలెస్ మినర్వా

హైదరాబాద్ సికింద్రాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30

-మ్యూజికల్ ఫిలిమ్స్ రిలీజ్

18వ సంయుక్త వారం

వి. ఆర్. ఫిలిమ్స్ మహోజ్వల చిత్రం

వక్త

బసంత్ అజంతా

హైదరాబాద్ సికింద్రాబాద్

ఆటలు: 2-00, 6-00, 9-45,

మరియు సాదియా-భాగ్యనగర్

లిబర్టీ సింధ్

వాడేడ్ లాతూర్

మువీస్ (ప్రైవేట్ లిమిటెడ్) రిలీజ్

6వ సంయుక్త వారం

సామాజిక సంఘర్షణను, న్యాయపోరాటాన్ని వేళ అద్భుత రసాన్ని మేళవించి మధురమనోజ్ఞ సంగీతంతో మనోహరంగా సమర్పించిన సలిత చిత్రం.

ప్రసాద్ ప్రొడక్షన్స్:

ఇల్లాలు

(కలర్ బ్లాక్ అండ్ వైట్)



దర్శకత్వం, ఎడిటింగ్: ఎ. సంజీవ్ రావు

సంగీతం: కె. వి. మహదేవన్

శా॥ మాతన నటుడు కె. వి. నాగేశ్వరరావు, గీతాంజలి, వాసంతి, చలం, ప్రభాకర రెడ్డి, చదలవాడ, అల్లురామలింగయ్య తదితరులు.

కమల్ రాజేశ్వర్

హైదరాబాద్ సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30

8వ వారం.

శ్రీనివాస్ - వరంగల్

-పూర్ణా పిక్చర్స్ రిలీజ్.

18వ వారం

దీపక్-హైదరాబాద్

ఆటలు: 2-00, 5-30, 9-00

తెలుగు టాయింట్ ప్రొడక్షన్

జి-టెక్స్

తానూర, దుర, కరుపులకు జి-టెక్స్ హాంబాయిస్

దివాన్ దేవిడి వద్ద

14-11-65 ఆదివారం ఉ॥ 10-0 గం॥

వేలం అమ్మకం

విప్పతీయబడిన ఒక బంగ్లా యొక్క పెద్ద సైజు రంగూన్ టేక్‌వుడ్ దూలములు వాసములు, తలుపులు, కిటికీలు, గర్డర్స్, కరుగేటెడ్ షీట్స్ మరియు ఇతర నిర్మాణపు వస్తువులు, ఫర్నిచర్, శాకరీ డ్యూరీలు, సైకిళ్ళు గృహోపయోగకరమైన వస్తువులు గలవు.

నవంబర్ 13 శనివారం తనిఖీ.

కె. మూసా అండ్ సన్స్, ఆక్షనీర్స్

దివాన్ దేవిడి, హైదరాబాద్- (అం. ప్ర.)

ఫోన్: 44111.

టెండర్ నోటీస్

దిగువ నుదాహరించిన పనులకు 9-12-65 సా॥ 15-00 గం॥ వరకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (డబ్లింగ్) డోర్నకల్ విడిగా సీల్డు వర్సంటేక్ టెండర్లు కోరుచున్నారు.

క్ర. సం.	పని వివరము	మైలేజి కిలోమీటర్లు	యూనిట్ల సంఖ్య	అంచనా విలువ	పార్టుకు చెల్లించవలసిన పైకం: టెక్యూరిటీ డిపాజిట్	పార్టుకు చెల్లించవలసిన పైకం: ధరావతు పైకం	పార్టుకు చెల్లించవలసిన పైకం: మొత్తము పైకం
1.	గ్యాంగ్‌మన్‌కు పైప్ క్వార్టర్స్ నిర్మాణం.	M1. 298/4-5 లేక KM 514/1-2	14	రు. 81,200/-	రు. 406/-	రు. 1,624/-	రు. 2,030/-
2.	-డిటో-	M1. 297/0 లేక KM 519/10-11	14	81,200/-	403/-	1,624/-	2,030/-
3.	-డిటో-	M1. 301/9-10 లేక KM. 527/4-5	12	69,600/-	348/-	1,392/-	1,740/-
4.	-డిటో-	M1. 309/-11 లేక KM 540/4.	14	81,200/-	406/-	1,624/-	2,030/-

టెండర్లు నిర్ణీత ఫారములో 25-11-65 తరువాత ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (డబ్లింగ్) డోర్నకల్ నుండి ప్రతి దానికి (వాపసు యివ్వనట్టి) రు. 2/- చెల్లించి పొంది టెండర్లు పంపవలెను.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము - చిట్ టెండర్ ప్రకటన

నెం. టి. ఎస్. పి 24/1965-66 పబ్లిక్ వర్క్సు కార్యాలయము

తెలంగాణా ఇరిగేషన్ ప్రాజెక్టు సర్కిల్, నారాయణగూడ, హైదరాబాదు-27 ఆం.ప్ర

సీలువేసిన టెండర్లు, రిజిష్టరు చేయబడిన కంట్రాక్టర్లను, మరియు ప్రసిద్ధిగాంచిన సంస్థల (Firms of repute) నుండి సూపరింటెండింగ్ ఇంజనీరు, టి. బి. పి. సర్కిల్‌చే 3-00 గంటలలోపు యీ క్రింద యివ్వబడిన తేదీన చేరేటందులకు ఆహ్వానింపబడినవి.

టెండర్లు అదేదినము గం. 3-30 తెరువబడును. కంట్రాక్టర్లచే నియమింపబడిన వకీలుట్లు రావటానికి అనుమతి ఉంది.

క్ర. సం.	పని పేరు	కంట్రాక్టు పద్ధతి	ధరావతు రుసుం	పనిపూర్తి చేయు కాలము	టెండరువ్రత టెండరు ముల విలువ STతోసహా	టెండరు వ్రతము స్వీకరించే తేది	టెండరు వ్రతముల అమ్మబోయే తేదీలు	టెండరు డిపాజిట్ రుసుం
1	2	3	4	5	6	7	8	9
1.	రాజోలిబండ కెనాల్ కా॥ ఆలంపూర్ జి॥ మహబూబ్‌నగర్ (40) లోయ 6 డిస్ట్రిబ్యూటరియొక్క సబ్ డిస్ట్రిబ్యూటరి నెం. 5 A మట్టిపని మరియు క్రాస్ డ్రెనేజ్ వర్క్సు నిర్మాణము.	LS	రు. 8525/-	6 నెలలు	రు. పై. 80-60	7-12-65	1-12-65 నుండి 6-12-65	రు. 8525/-

(1) టెండర్లు పైన ఇవ్వబడిన కాలములో ఆఫీసు పనిచేయు దినములలో సూపరింటెండింగ్ ఇంజనీరు టి. బి. పి. సర్కిల్ హైదరాబాదునుండి తీసుకొనవచ్చును.

(2) టెండరు ఇవ్వని పరిస్థితిలో కూడ టెండరు వ్రతముల విలువ ఇవ్వబడదు.

ఆర్. సి. రావు,

సూపరింటెండింగ్ ఇంజనీర్, పి. డబ్ల్యు. డి.

తెలంగాణ ఇరిగేషన్ ప్రాజెక్టు సర్కిల్

హైదరాబాద్-27 (ఆం. ప్ర)

ప్రభాత్ టాకీస్-హైదరాబాద్

ప్రతిరోజు ఉ॥ 11-30కు ఉదయం ఆటలలో ప్రథమ పర్యాయం

నేటినుండి గురువారం వరకు

శ్రీ కారదా వారి: పల్నాటి యుద్ధం

(కొత్త ప్రింటు) (తెలుగు)

శా॥ ఎ. నాగేశ్వరరావు, ఎన్. పరలక్ష్మి, కె. శే. కన్నాంబ, డా॥ సుబ్బారావు, లింగమూర్తి.

దర్శకత్వం: ప్రసాద్.

4వ సంయుక్త వారం

భక్తిపారవశ్యంలో లోకకష్టాలను తృణప్రాయంగా గ్రహించిన భారతనారి పరమపవిత్రతను చాటే మేటి చిత్రం

అంజలీదేవి సమర్పించు చిన్నీ బ్రదర్స్‌వారి:

సతీ సక్కుబాయి

తా: అంజలీదేవి, రంగారావు, శాంతారావు, సూర్యకాంతం, గుమ్మడి రేలంగి, గిరిజ.

దర్శకత్వం: వేదాంతం రాఘవయ్య — సంగీతం: అదినారాయణరావు

సాగర్ హైదరాబాద్ ఆటలు: 2-30, 6-00, 9-30 — అంజలి నల్గొండ ఆటలు: 2-15, 6-00, 9-30

మరియు లక్ష్మి-వరంగల్

—వాణి రిలీజ్

ఆకాశవాణి పదితేంద్రాలలో వ్యవసాయప్రసార కేంద్రాల యేర్పాటు

ఆకాశవాణి స్టేషన్ డైరెక్టర్ల సమావేశం సిఫార్సులు

న్యూఢిల్లీ, నవం 12

ఆహార పదార్థాల ఉత్పత్తిని అధికం చేయడానికి దేశమంతటా తీవ్రంగా కృషి జరుగుతుండటంతో, దానికి అనుగుణంగా నే ఆకాశవాణి పదిరాష్ట్రాలలో వ్యవసాయ ప్రసార కేంద్రాలను యేర్పాటుచేస్తుంది. అచిరకాలంలోనే వీటిని యేర్పాటుచేయడం జరుగుతుంది. ఆరంభంలో వీటిని ప్రయోగాత్మక పద్ధతిన యేర్పాటు చేస్తారు. ప్రతికేంద్రంలో వ్యవసాయ వ్యవహారాల నిపుణుడు ఒకరుంటారు. ఆయన కార్యక్రమాల అధికారులతో సన్నిహిత సహకారంతో పని చేస్తారు. ప్రసారం చ ఆహార వ్యవసాయ సస్య, వ్యవసాయ ప్రసారాల విషయాలను చర్చించేందుకు 1964 లో యేర్పాటు చేసిన సమావేశం చేసిన సిఫార్సులప్రకారము తుది నిర్ణయం కొనసాగుతున్నది. పంజాబ్, ఉత్తర ప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, ఒరిస్సా, మహారాష్ట్ర, ఆంధ్ర, మైసూర్, మద్రాసు కేంద్రపాలిత ప్రాంతం ఢిల్లీని ఈ కేంద్రాలు యేర్పాటు చేయటానికి ఎన్నికచేశారు.

ఆకాశవాణిస్టేషన్ డైరెక్టర్ల 87వ సమావేశంలో చేసిన నిర్ణయాలలో ఇదొకటి. మూడు రోజుల పాటు ఈ సమావేశం జరిగింది. కొత్త పరిస్థితుల అవసరాలను దృష్టియందుంచుకొని, ఈ సమావేశంలో ఆకాశవాణి ప్రసార రాల విషయంలో ప్రస్తుతం అనుసరిస్తున్న పద్ధతిని సమీక్షించారు.

ప్రాంతీయ కేంద్రాలకు ఎక్కువ బాధ్యతలు అప్పగించాలనీ జాతీయ కార్యక్రమాలను రిలేచేసే విషయంలో ఈ కేంద్రాలు తమ సౌకర్యం ప్రకారం చేయవచ్చుననీ, ఈసమావేశంలో తీర్మానించారు. మండలసమావేశాలను పునరుద్ధరించాలని కూడా నిర్ణయించారు మూడునెలలకొకసారి ఈమండల సమావేశాలు బొంబాయి, మద్రాసు, కలకత్తా, ఢిల్లీ నగరాలలో జరుగుతూ వుండేవి. 1962లో చైనా దురాక్రమణజరిపిన తర్వాత వీటిని ఆపివేశారు.

దేశంలో పాఠశాలలలోసమని ప్రసారము చేస్తున్న కార్యక్రమాల విషయములో సర్వత్రా ఒకేవిధంగా విషయం సమకూరకపోవటంతో ఈవిషయాన్ని కూడా ఈ సమావేశం పరిశీలించింది. కేంద్రంలో ఈ కార్యక్రమాలు పొడ్యూసరు, ప్రతిరాష్ట్రంలోని ఆకాశవాణి కేంద్రాలను కల్పించి అక్కడ ఈకార్యక్రమాలను సమర్థతతో నిర్వహించలేకపోవటానికి కారణాలను తెలుసుకోవాలనీ, ఆ తర్వాత ఆయన ఆ విషయాలను రాష్ట్ర అధికారులతో చర్చించి, కార్యక్రమాలను మెరుగుపరిచేందుకు తగుసూచనలు చేయాలనీ నిర్ణయించారు.

శ్రోతల అభిరుచులను గ్రహించేందుకు పరిశోధన వ్యవస్థ పొరబాన్ని యేర్పాటుచేయాలని కూడా సూచించారు ఇందుకుగాను వివరాలతో ఒక పథకం ఇంతకుముందే తయారు చేయబడింది. పరిశోధన నిర్ణయాలను కూడా ఈసమావేశం చేసింది.

రేడియో, సమాచారశాఖ మంత్రిణి శ్రీమతి ఇందిరా గాంధీ, రేడియో, సమాచారశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ వై ఎన్ వర్మ, అఖిలభారత ఈ సమావేశానికి హాజరయ్యారు.

రొడేషియాలోని బ్రిటన్ హైకమిషనర్ ఉపసంహరణ

సాల్‌బరీ, నవం 12

రొడేషియాలోని బ్రిటన్ హైకమిషనర్‌గా ఉన్న జాన్ బి జాన్సన్ నేడు విమానంలో లండన్‌కు వెళ్ళిపోయారు. ఈయని ఉపసంహరణతో బ్రిటన్-రొడేషియాల సంబంధాలు పూర్తిగా తెగిపోయినట్లే.

జిల్లా మహబూబ్‌నగరంలో క్షామపరిస్థితి

మహబూబ్‌నగరం, నవం 12

మహబూబ్‌నగరం జిల్లాలో వర్షపాత లోటుపరిస్థితులను వివరిస్తూ శ్రీ కె. రామచంద్రారెడ్డి ఎం. ఎల్. సి. ఈ దిగువ ప్రకటన చేశారు 12 తాలూకాలలో: రిస్థితి ఒకేమాదిరిగా వున్నది జిల్లామొత్తములో కిస్తుఇయే మొత్తం మెట్టమాగాణి లక్ష 24వేలు ఎకరాలు అందులో దాదాపు 4 లక్షల ఎకరాలు మాగాణి యీ సంవత్సరం జూలై, ఆగస్టునెలల్లో కొద్దిగా వర్షం పడి దెర్లుకుంటలకు కొద్దిగా నీరు వచ్చినందున రైతులు ధైర్యము చేసి యథాప్రకారం తరువాత వర్షాలువచ్చి దెర్లు కుంటలు నిండకపోవటంతో దాదాపు 60 శాతం మాగాణిభూములు కిస్తు వదిలిస్తు చేసివారు. కాని దురదృష్టమువల్ల తదుపరి వర్షాలు పడనందున యీ 60 శాతం కిస్తులో నే దాదాపు 50 శాతము నీరులే యెండిపోయినవి. మొత్తం పైన మొత్తం మాగాణిలో 1/4 వంతు పైరు మాత్రం యిప్పుడు మిగిలివుంది, అది కూడ పూర్తిగా పండుతుందనే నమ్మకంలేదు, జిల్లా మొత్తములో అక్కడక్కడ పెద్దచెరువుల కింద తప్ప మిగతా మాగాణి పూర్తి దెబ్బతిన్నది. సెప్టెంబర్ మాసములో కొద్దిగా అక్కడక్కడ వర్షం పడినందున అక్కడక్కడ మేలు జరిగింది- కొన్ని గ్రామాలలో ఒక రెంటు భూమికూడ వదిలిస్తు కాలేదు, పరిస్థితులు దారుణముగా వున్నవి ఈ జిల్లాలో పెద్ద ప్రాజెక్టులు అని చెప్పేవి లేవు వున్నఒక రాజోలిబండ ప్రాజెక్టులో నీరు పరిగ్గా యీ జిల్లాకు లభించటము లేదు మిగత మీడ్యం ప్రాజెక్టులు కోయిల్ సాగర్ పరళా సాగర్‌లలో తగిననీరు లేనందున మొత్తం కిస్తు కాలేదు- పెద్దచెరువుల క్రింద కూడా మొత్తం కిస్తుకాలేదు.

మెట్టపంట పూర్తి దెబ్బతిన్నది, జిల్లా ప్రజల ఆహారధాన్యం తయిద, జొన్న, అర్కులు పూర్తి దెబ్బతిన్నవి. వేరుశెనగకూడ పూర్తి దెబ్బతిన్నది. అందువల్ల మెట్ట పంటపై సమాత్రం రైతు ఆధార పడివుండే వీలులేదు. తంబెలు- వేరుశెనగ, అర్కులు పులు పలు లాంతిగా ఫలించలేదు- అక్కడక్కడ పూర్తిగా యెండిపోయినవి. మొత్తం పైన పరిస్థితులు చాల ఆందోళన కరముగా వున్నవి. నేను యీ విషయాలు గౌ॥ ముఖ్యమంత్రిగారికి గౌ॥ రెవెన్యూ మంత్రితో మనవిచేయగా వారు చాల ఆదుర్దాగా విని విచారపడి తగు సహాయం జిల్లా ప్రజలకు చేశామన్నారు.

జిల్లా కలెక్టరు శ్రీ అచ్చటాగారు విరామములేకుండా జిల్లాలో తిరుగుతూ జిల్లాప్రజలను ఆందోళన చేయవద్దని సమితులకు దెర్లకుంటల మరియు బావుల పనులు తక్షణం ప్రారంభించి పేదలకు ఉద్యోగం కలిగించేప్రయత్నాలు చేస్తున్నారు.

రక్షణ మంత్రిచే ఆయుధ కర్మాగార సందర్శన

సైనిక విద్యార్థులు, ఆయుధ కర్మాగార కార్మికులనుద్దేశించి రక్షణ మంత్రి ప్రసంగం

న్యూఢిల్లీ, నవంబరు 12

మురాద్‌నగర్‌లో ఆయుధ కర్మాగారంవద్ద కార్మికులకూ జాతీయ సైనిక విద్యార్థి దళ జాలూకు సైనిక విద్యార్థులకూ ప్రసంగిస్తూ రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్, అవాన్ అంటే ఎవరు?

"తుపాకీ పట్టుకున్నవాడే అవానా?" అని ప్రశ్నించి ఈ పదానికి చాలా పెద్ద అర్థంవుందని చెప్పి తుపాకీలు తయారు చేసేవారూ తుపాకీతో దేశాన్ని రక్షించే సైనికుడు అదరూ అవానే నని సమాధానం చెప్పారు

నేను ఈదేశానికి మొదటి ఆపాన్‌ను శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి మన సేవాని మనమందరమూ సైనికులము. ఆయన ఉత్తరువులను మనం పాటించాలి" అని శ్రీ చవాన్ అన్నారు.

ఆయుధ కర్మాగారాన్నీ, జాతీయ సైనిక విద్యార్థి దళ వార్షిక శిక్షణ శిబిరాన్నీ సందర్శించిన సందర్భంలో రక్షణ మంత్రి, ఆయుధ కర్మాగార కార్మికులకూ, సైనిక విద్యార్థులకూ ప్రసంగించారు. పంజాబ్ ఉత్తర ప్రదేశ్‌లకు చెందిన సైనిక విద్యార్థులు 700 మందికిపైగా ఈ శిబిరానికి హాజరవుతున్నారు.

పాకిస్తాన్ ఇటీవల దురాక్రమణ జరిపిన సందర్భంలో సైనిక విద్యార్థులు గొప్పగా పనిచేసినందుకు శ్రీ చవాన్ వారిని ప్రశంసించారు. "శిక్షణ పథకంవలన కళాశాల విద్యార్థులకు దేశానికి సేవచేసే అవకాశం లభించింది. ఒకవిధంగా ఇది దేశానికి సైనిక విద్యార్థులకూ ఉపయోగపడింది" అని ఆయన అన్నారు.

రక్షణ అవసరమైన వస్తువుల ఉత్పత్తిని అధికం చేసినందుకు రక్షణ మంత్రి, దేశంలో ఆయుధ కర్మాగారాలలో పనిచేస్తున్న కార్మికులకు కృతజ్ఞత తెలియచేశారు. ఇటీవల పాకిస్తాన్ దురాక్రమణ జరిపిన సందర్భంలో దేశంలో రక్షణ వస్తువుల ఉత్పత్తి శక్తి కుంటుపడకుండా కొనసాగగలిగిందని ఆయన చెప్పారు

రక్షణ మంత్రి కార్మికులకు బహుమతులు యిచ్చారు. రక్షణకు అవసరమైన వస్తువుల ఉత్పత్తిని రెట్టింపు చేయటానికి దేశం కొనసాగించే కృషిలో తాము పూర్తిగా సహకరిస్తామని కార్మిక నాయకులు అంతకుముందు హామీనం చేశారు.

పశ్చిమ బెంగాల్ శాసన సభ్యుని సస్పెన్షన్

స్పీకర్ ఆజ్ఞను ధిక్కరించి నాడన్న ఆరోపణపై

కలకత్తా, నవంబరు 12

పశ్చిమబెంగాల్ శాసనసభలో, శ్రీ శాశీకాంత మైత్రా అనే యస్. యస్. పి. సభ్యులు స్పీకరు రూలింగును ధిక్కరించటం వల్ల సస్పెండు చేయబడ్డారు.

కౌరియా రైల్వే స్టేషన్‌లో సరుకులు దొంగతనముగా చేరవేస్తున్న వారిపై పోలీసులు కాల్పులు జరుపగా ఒక స్త్రీ చనిపోయిన సంఘటనపై సస్పెండు చేశారు.

శాసనసభ సభ్యులు సభ్యత్వం తొలగించబడినప్పుడు సభ్యత్వం తొలగించబడిన సభ్యుడు తన సభ్యత్వం తొలగించబడిన తేదీ నుండి 60 రోజులలోపల తిరిగి ఎన్నికలో పోటీచేసి గెలవవలసి వుంటుంది. ఈ 60 రోజులలోపల ఎన్నికలో పోటీచేసి గెలవకపోతే సభ్యత్వం తొలగించబడిన సభ్యుడు మరల సభ్యత్వం పొందడానికి అర్హుడు కాడు.

శాసనసభ సభ్యులు సభ్యత్వం తొలగించబడినప్పుడు సభ్యత్వం తొలగించబడిన సభ్యుడు తన సభ్యత్వం తొలగించబడిన తేదీ నుండి 60 రోజులలోపల ఎన్నికలో పోటీచేసి గెలవకపోతే సభ్యత్వం తొలగించబడిన సభ్యుడు మరల సభ్యత్వం పొందడానికి అర్హుడు కాడు.

ఉస్మానియా విశ్వవిద్యాలయ చట్ట సవరణలో తొందరపాటు కూడదు

నగర కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ మక్దూం మోహియొద్దీన్ ప్రకటన

హైదరాబాదు, నవంబరు 11

శాసనమండలి సభ్యుడు హైదరాబాద్ నగర కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ మక్దూం మోహియొద్దీన్ విద్యా కమిషన్ వారి శాస్త్రీయ నివేదిక వెల్లడియగునంత వరకు ఉస్మానియా విశ్వవిద్యాలయ చట్ట సవరణల పరిశీలనను అలస్యపరెయ్యాలనేఉస్మానియా విశ్వవిద్యాలయ బోధనా సిబ్బంది వారి బోధకను ఆమోదించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయ చట్ట సవరణ విషయమై ప్రభుత్వపు తొందరపాటును బోధనాసిబ్బంది యావన్మంది తీవ్రంగా నిరసిస్తున్నారని ఆయన అన్నారు ఉస్మానియావిశ్వవిద్యాలయ అధ్యాపక సంఘంవారు, అనుబంధ కళాశాలల అధ్యాపక సంఘంవారు, విశ్వవిద్యాలయ సెనెట్‌వారు వారి అభిప్రాయాలు వెల్లడిచేయుటకు అవకాశమిస్తూ ఈ చట్ట సవరణ విషయము గాలోపు అనవరి నెలవరకు వాయిదా వేయవలసిందిగా ప్రభుత్వాన్ని ఏకగ్రీవంగా కోరారని కూడా ఆయన అన్నారు న్యాయ సమ్మతమైన వారి కోర్కెను అమోదించవలసిందిగా తాను కూడా ప్రభుత్వాన్ని అభ్యర్థించానని ఆయన అన్నారు. విద్యా సంఘంవారి నివేదిక జనవరిలో వెల్లడియగును అంతవరకు ప్రభుత్వము ఈ విషయమై ఏలాటి చర్య తీసికోరాదని తాను ప్రభుత్వాన్ని కోరానని ఆయన అన్నారు ఇట్టి ముఖ్యమైన విషయములలో తొందరపాటు పనికిరాదని ఇప్పటికే అధ్యాపకులు, రీడర్లు, అధ్యాపకులలో రగులుతున్న అసంతృప్తి మరింత ఎక్కువౌనని ఆయన అన్నారు.

ఇట్టి తొందరపాటు సాధారణ పరిస్థితులతోనే కావలసినంత హాని కలిగించును. ప్రస్తుత అత్యవసర పరిస్థితులలో ఇది మరి తీవ్ర రూపము దాల్చునని కాబట్టి ప్రభుత్వము ఈ విషయమై సుదీర్ఘంగా ఆలోచించి తగు రీతిగా వ్యవహరించగలదని నమ్ముచున్నానని ఆయన సలహానిచ్చారు.

సోవియట్ ఆర్థికమంత్రితో టి.టి.కె. సంప్రదింపులు

మాస్కో, నవం 12

భారత ఆర్థికమంత్రి టి.టి. కృష్ణమాచారి సోవియట్ ఆర్థికమంత్రి వి. ఎఫ్ గర్బుజోవ్‌ను కలిసి భారత సోవియట్ ఆర్థిక సంబంధాలను గూర్చి చర్చించారు. నిన్న ఉదయం కృష్ణమాచారి సహాయ సమాధిని సందర్శించి పుష్పగుచ్ఛాన్ని ఉంచారు. ....

పాక్ విమానాలచే భారత వాయు పరిధి ఉల్లంఘన

న్యూఢిల్లీ, నవంబరు 12

భారత వాయు పరిధిని పాకిస్తాన్ విమానాలు ఈనెల 5, 6 తేదీలలో ఉల్లంఘించినందుకు భారత ప్రభుత్వం తీవ్ర ఆక్షేపణ తెలిపింది. ఇట్టి చర్యలకు దిగవలదని పాక్ ప్రభుత్వానికి హెచ్చరిక చేసింది.

రాష్ట్ర ముఖ్యమంత్రి శాసన సభలో ఒక ప్రకటన చేశారు

ఈ ప్రకటనలో ముఖ్యమంత్రి యథార్థ విషయాలను వెల్లడించ లేదని పలువురు ప్రతిపక్షసభ్యులు ప్రసంగించ లేదారు.

సభ సంప్రదాయాన్ని పాటించమని స్పీకర్ పలుసార్లు సభ్యులకు విజ్ఞప్తి చేసినా ఫలితం కనుపించలేదు చివరకు స్పీకర్ శ్రీ మైత్రాను పలుసార్లు హెచ్చరించారు. మీరు జారోరుజారుతున్నారు. నన్ను మాట్లాడ నీయండి అని శ్రీ మైత్రా పెద్దగా అరిచారు. పల్వురు ప్రతిపక్షసభ్యులు వీరిని అనుసరించారు చివరకు శ్రీ మైత్రాను సస్పెండు చేశారు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్

టెండర్ నోటీసు

హైదరాబాద్-20 సెంట్రల్ స్టోర్స్‌లో దిగువ కొత్త వస్తువులు అమ్మకమునకు గలవు

1. బ్రిన్టల్ స్పేర్స్ (ఛాసిస్ స్పేర్స్)
2. గార్డనర్: ఎల్ ఎల్. డబ్ల్యు ఇంజిన్ స్పేర్స్

విడిభాగముల జాబితాతో ఖాళీ టెండర్ ఫారములను అసిస్టెంట్ స్టోర్స్ ఆఫీసర్ (డిస్పోజల్స్) ఎ పి. ఎస్. ఆర్. టి. సి. ముషీరాబాద్, హైదరాబాద్-20 నుండి రు. 5/- చెల్లించి పొందవచ్చును. టెండర్ ఫారములు 18-11-65 నుండి 15-12-65 వరకు అమ్మకమునకు లభించును. పూర్తి చేసిన టెండర్ ఫారములను నీలుచేసి 15-12-65 సా॥ 14-30 వరకు అందజేయవలెను. అట్టివి అదేరోజు సా॥ 15-0 గం॥ తెరువబడును. టెండర్లు తెరచే సమయములో టెండర్ దార్లు లేక వారి ప్రతినిధులు హాజరుకావచ్చును.

ముషీరాబాద్, హైదరాబాద్-20 — కె. రామచంద్రారెడ్డి, అడిషనల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

ఆభరణముల వేలం అమ్మకం

14.11.65 (రేపే) ఆదివారం ఉ॥ 10.0 గం॥

సికింద్రాబాద్ ప్లాజా టాకీసు సమీపమున పెర్సిస్ హోటల్ (డ్యాన్స్ హాల్)లో వేలం వేయబడును

శ్రీ చిమన్‌లాల్ షా మరియు పద్దుపైన మరియు శ్రీ చిమన్‌లాల్ కె. షా మరియు ఇతరుల బాధ్యతలో అటార్నీగా నియామకమయిన శ్రీ జవహర్ మల్ బి. షా సూచనలప్రకారం హైదరాబాద్ (సుప్రీంకోర్టు) అడ్వొకేట్ శ్రీ ఎమ్. శంకరరామ్ సమక్షంలో వజ్రములు, పచ్చలు, ముత్యములు, రూబీస్, కళాత్మకమైన నగలు: స్త్రీలకు తగిన పూర్తి సెట్లు సింగిల్ లైన్ వజ్రపు నెక్‌లెస్‌లు గాజులు, చెవులకమ్మలు రింగులు ముక్కుపేరీలు ఉంగరములు కంకణములు మొదలగు అనేక ఆభరణములు గలవు.

పై వేలం ప్రదేశంలో నేడు సా॥ 2-0 నుండి 5-0 గం॥ వరకు చూడవచ్చును. నగల జాబితా మరియు అమ్మకం నిబంధనలు వేలం ప్రదేశంలో లభించును.

గమనిక: అన్ని నగలు బంగారు కంటోలు నిబంధనల ననుసరించిలేవు. 25 శాతం నగదు డిపాజిట్ అమ్మకంపన్ను అదనం.

ప్రెసిడెన్సీ అక్షన్ కంపెనీ, బొంబాయి.

నేడే చూడండి — నేడే చూడండి

రాహత్ మహల్- ముషీరాబాద్

రోహిణి వారి: "ప్రతిజ్ఞ" (కొత్త ప్రింటు)

తా: సావిత్రి, గిరిజ, గుమ్మడి, శాంతారావు, రాజనాల, రమణారెడ్డి.

దర్శకత్వం: వై. ఆర్. స్వామి

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-15, 9-15

నేటి రాత్రి — నేటి రాత్రి

వేలాది ప్రేక్షకులుచూచి యున్నారు వేలాది ప్రేక్షకులు చూచుటకై వరుసలో వేచియున్నారు. ఈ మహోజ్వల కుటుంబగాథా చిత్రాన్ని తప్పక చూడండి.

శ్రీ పిక్చర్స్:

సహేలి



తా: ప్రదీప్ కుమార్, కల్పన, విజయచౌదరి, రాజేంద్రనాథ్, సులోచనా ఛటర్జీ, జానీవిస్కీ, పోలిసన్, టున్‌టున్.

సంగీతం: కళ్యాణ్‌జీ ఆనందజీ

మనోహర్ హైదరాబాద్ — నికింద్రాబాద్

నేడు, రేపు 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30

—జగత్ పిక్చర్స్ రిలీజ్

100వ రోజు

మీ జీవితాంతం వరకు వినోదాన్ని చేచే చిత్రం.

జి. పి. సిప్పీ ఫిల్మ్స్:

మేరెసనమ్

(ఈస్టుమన్ కలర్)

దర్శకత్వం: అమర్ కుమార్ — సంగీతం: ఓ. పి. నయ్యర్

తా: ఆషాపారేఖ్, విశ్వజిత్, ప్రాణ్, రాజేంద్రనాథ్, ధుమల్, అచలసచదేవ్, నజీర్ హుసేన్, దేవ్‌కిషన్, ముమ్‌తాజ్.

లిబర్టీ-బషీర్‌బాగ్, హైదరాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 3-00, 6-15, 9-30

మరియు నాజ్-పర్భణి — శారద-వాంకిడి

—శ్రీ బాలాజీ పిక్చర్స్ రిలీజ్

6 రోజులు మాత్రమే

ప్రాణ్యమైన పాటలు, శృంగార సన్నివేశాలతో ప్రేక్షకుల వాకర్షించే అద్భుత చిత్రం

బొంబే టాకీస్ సమర్పించు:

కిస్మత్

(కొత్త ప్రింటు)

నిర్మాత: ఎస్. ముఖర్జీ — రచన అండ్ దర్శకత్వం: గ్యాన్ ముఖర్జీ — సంగీతం: అనిల్ బిశ్వాస్

తా: అశోక్‌కుమార్, ముంతాజ్‌శాంతి, షాహనవాజ్, ముబారక్, దేవిడ్, వి. హెచ్. దేశాయ్.

జమ్ ఉద్ మహల్ ఎయిర్ కండిషన్డ్, హైదరాబాద్

నేడు, రేపు 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30

—కపూర్‌చంద్ అండ్ బ్రదర్స్ రిలీజ్.

హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు 2 వ అడిషనల్ చీఫ్ జడ్జి కోర్టులో

ఐ. పి. నెం. 18 ఆఫ్ 1964

మహమ్మద్ అహ్మదుల్లా .... పిటిషనర్

మరియు

ఆతని బాకీదార్లందరు .... ప్రతివాదులు

అఫీషియల్ రిసీవర్ సమక్షంలో, హైదరాబాద్

(ఆఫీసు: 8-6-507, హార్డికర్ బాగ్, హైదరాబాద్-29)

అమ్మకం ప్రకటన

9-11-1965

హైదరాబాద్, సిద్ధబర్ బజార్ లోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ఆవరణలో ఉంచబడిన రెడిమేడ్ వస్త్రములు కొనుటకై వెండర్లు కోరబడుచున్నవి. వస్త్రముల జాబితా మరియు వాటి ఇన్ వెంటరీలను పై బ్యాంక్ ఏజంటుతో కలిసి పొందవచ్చును. ఇన్ వెంటరీస్ ప్రకారము పేర్కొన్న వస్త్రముల పుస్తకం విలువ రు. 20680/- వెండర్లు దిగువ వివరం చేసిన వారికి నేరుగా గాని లేక పైన పేర్కొన్న బ్యాంక్ ఏజంటుద్వారా గాని 24-11-65 సాయంత్రం 4-30 లోపు అందజేయవలెను.

కె. ప్రతాపరెడ్డి, అఫీషియల్ రిసీవర్, హైదరాబాద్, 8-6-507, హార్డికర్ బాగ్, హైదరాబాద్-29

19-11-65 శుక్రవారం మ॥ 12-15కు

గొప్ప విడుదల

ప్రణయ సన్నివేశాలతో కూడిన కథావస్తువు

రామానంద్ సాగర్ వారి:

ఆర్జూ

(ఈస్టుమన్ కలర్)



నిర్మాత, దర్శకుడు: రామానందసాగర్ — సంగీతం: శంకర్ జైకిషన్

తా. రాజేందర్‌కుమార్, పద్మిని, ఫిరోజ్‌ఖాన్, నజీమా, నజీర్ హుసేన్, అచలసచదేవ్, ధుమల్, నానాపాల్సీకర్, మాలిక్ మరియు మహమూద్.

జమ్ ఉద్ — హైదరాబాద్ — మినర్వా — సికింద్రాబాద్

శుక్ర, శని, ఆదివారములు 4 ఆటలు: 12-15, 3-15, 6-30, 9-30

మరియు ట్రైలర్ — పరంగాబాద్ — లక్ష్మి- గుల్బర్గా

—కపూర్‌చంద్ అండ్ బ్రదర్స్ రిలీజ్

Edited printed and published by N Narotham Reddy M. A. for the Golkonda Publications Ltd Golkonda printing Press, Hyderabad A.P.